# సూర్య

చిత్తూరు | తిరుపతి

ఆదివారం | 25 ఫిబ్రవరి 2024 | పేజీలు 8




## ఏడు నియోజకవర్గాలలో .
# వీడిన సస్పెన్స్

### ఇంకా మరో 7 నియోజక వర్గాలకు ఉత్కంఠ



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కుప్పం: నారా చంద్ర బాబు నాయుడు, పలమనేరు: నూతనకాల్వ అమర్నాథ రెడ్డి, పీలేరు: నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, నగరి: గాలి భానుప్రకాష్, చిత్తూరు: గురజాల జగన్మోహన్ నాయుడు, గంగాధర నెల్లూరు: డా. ఎం వి థామస్, తంబళ్ళపల్లి: దాసరపల్లి జయచంద్రా రెడ్డి, ఎట్టికేలకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో సస్పెన్స్ వీడింది. శనివారం ఉదయం జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేనాని పవన్ కళ్యాణ్‌లు తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల జాబితాను విడు దల చేశారు. ఇందులో ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఏ డు మంది అభ్యర్థులను ఖరారు చేశారు. మరో ఏడు పెం డింగ్ లో పెట్టారు. శనివారం ప్రకటించిన స్థానాలలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి అమర్నాథరెడ్డి ఉన్నారు. అలాగే పీలేరుకు చెందిన రాష్ట్ర పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, నగరికి చెందిన భాను ప్రకాష్ గాలి బానుప్రకాష్ పేర్లు కూడా ఉన్నాయి. వీరు పాత అభ్యర్థులుగాకాగా, ఈ పర్యాయం కొత్తగా చిత్తూరు నుండి గురజాల జగన్మోహన్ నాయుడు, గంగాధర్ నెల్లూరు నుంచి ఎంవి థామస్, తంబళ్లపల్లె నుండి దాసరపల్లి జయచంద్రా రెడ్డి ఎన్నికల బరిలోకి దిగనున్నారు. శనివారం ప్రకటించిన జాబితా ప్రకారం మూడు కమ్మ, మూడు రెడ్డి సామజిక వర్గాలకు టిక్కెట్లు దక్కాయి.కుప్పం నియోజకవర్గం నుంచి తెలుగు దేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు ఎనిమిదవ పర్యాయం బరిలోకి దిగుతు న్నారు. ఆయన అప్రతిహతంగా ఏడుసార్లు కుప్పం నియో జకవర్గం నుంచి విజయం సాధించారు. 8వ పర్యాయం లక్ష ఓట్ల మెజారిటీ లక్ష్యంగా చేసుకొని పనిచేస్తున్నారు.

మిగతా 2 లో



### చిత్తూరులో ఇద్దరు దిగ్గజాల మధ్య
# రసవత్తర పోటీ

**గెలిచేది ఎవరో?**
**ఇటు గురజాల...అటు విజయానంద రెడ్డి**



తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:చిత్తూరులో దిగ్గజాల మధ్య పోటీ జిల్లా కేంద్రమైన చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో ఇద్దరు దిగ్గజాల మధ్య పోటీ నెలకొంది

మిగతా 2 లో

### మంత్రి సిఫార్సు చేసినా..
# స్పందించని విద్యుత్ యాజమాన్యం

**ఏపీఈసిఈఏ(జి 3045) నేతల మండిపాటు**



– **తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:**ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలో పనిచేస్తున్నటువంటి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సాక్షాత్తు ఇంధన శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సిఫార్సు చేసినా..విద్యుత్ యాజమాన్యం స్పందించకపోవడం దారుణమని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (జి 3045) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం సుధాకర్ శనివారం ఓ ప్రకటనలో మండిపడ్డారు. గత ఏడాది డిసెంబర్ 14న యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.కాశీ మధుబాబు, రాష్ట్ర నాయకుడు డి.హేమ కుమార్, కమిటీ సభ్యులు, కుప్పం వైసీపీ నేత అవినాష్ ఆధ్వర్యంలో తాము విద్యుత్ శాఖ మంత్రి రామచంద్రారెడ్డిని కుప్పంలో కలవడం జరిగిందన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతుందని తాము చెప్పగా వారంలోపు మేనేజ్మెంట్ ని పిలిచి మాట్లాడుతానని ఆయన హామీ ఇవ్వడంతోపాటు, సిఫార్సు ఉత్తరం కూడా ఇవ్వడం జరిగిందన్నారు. యాజమాన్యానికి సిఫార్సు ఉత్తరం ఇచ్చి రెండు నెలలు పూర్తయినా వారి ముందు వైఖరి మాత్రం తగ్గలేదని వాపోయారు. కాంట్రాక్టు ఉద్యోగుల డిమాండ్లను ఆయన వివరిస్తూ.. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగంలోని జెన్కో, ట్రాన్స్కో డిస్ట్రిబ్యూషన్ కంపెనీలలో పనిచేస్తున్న 25 వేల మంది కార్మికులకు విద్యుత్ యాజమాన్యానికి మధ్యలో ఉన్న కాంట్రాక్టర్లు, ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను తొలగించి నేరుగా జీతాలు చెల్లించాలన్నారు.

మిగతా 2 లో

### తిరుపతి అభివృద్ధికి సొమ్ము కేంద్రానిది..
# సోకులు రాష్ట్ర ప్రభుత్వానిదా?

**అభివృద్ధి చేసింది... చేసేది బిజెపి ప్రభుత్వం**
**- బిజెపి రాష్ట్ర కార్యదర్శి, ప్రజా పోరు జిల్లా కన్వీనర్**

**ఎస్. ముని సుబ్రహ్మణ్యం, రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి.**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం తిరుపతి సమగ్ర అభివృద్ధికి, ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తే ఆ పనులు తాము చేసినట్లుగా గొప్పగా చెప్పుకుంటూ కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్న వైసిపి ప్రభుత్వం తీరు చూస్తే సొమ్ము కేంద్రాన్ని సోకు రాష్ట్ర ప్రభుత్వానికి అన్న చందంగా ఉందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి, ప్రజా పోరు జిల్లా కన్వీనర్ ఎస్. ముని సుబ్రహ్మణ్యం విమర్శించారు.



మిగతా 3 లో

### మార్చి 1న
## సీఎం రేవంత్ రెడ్డి సభ...

**తిరుపతి రెవిన్యూ, మేజర్‌న్యూస్:** మార్చి 1 న తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి భారీ మహాసభ ఏర్పాట్ల కోసం శనివారం తిరుపతి సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు యార్లపల్లి గోపి గౌడ్ వారి నగర కమిటీ ఆధ్వ ర్యంలో తుడా ఇంది రా మైదానం కోసం (తుడా ఈసీ వెంకటనారా యణని) అ లాగే నెహ్రూ ము న్సిపల్ హైస్కూల్ గ్రౌండ్ కొరకు (కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య)



మిగతా 2 లో

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:**ఈ నెల 26 న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి కుప్పం నియోజకవర్గం శాంతిపురం, రామకుప్పం మండలాలలో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్ల ను చేయడం జరుగుతున్నదని రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనులు శాఖ మంత్రి డా.పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పేర్కొన్నారు.శనివారం రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనులు శాఖ మంత్రి, డిప్యూటీ సిఎం కె.నారాయణస్వామితో కలసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా శాంతిపురం మండలం, గుండె శెట్టి పల్లి బహిరంగ సభ వద్ద జరుగు తున్న ఏర్పాట్లను మరియు రామకుప్పం మండలం రాజుపేట వద్ద శరవేగంగా జరుగుతున్న హంద్రీనీవా కాలువ పనులను మంత్రులు పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర



మిగతా 2 లో

### రీసర్వే గడువులోపు
## పురోగతి సాధించాలి

మిగతా 3 లో



## ఏడు నియోజకవర్గాలలో వీడిన సస్పెన్స్

పలమనేరు నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి నూతనకాల్వ అమర్నాధ రెడ్డి మరో మారు రంగంలోకి దిగుతున్నారు. ఆయన రెండు సార్లు పుంగనూరు నుండి, మరో రెండు సార్లు పలమనేరు నుండి గెలుపొందారు. గత ఎన్నికల్లో పలమనేరు నుండి పోటీ చేసి ఓడిపోయినా, పట్టుదలతో నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన తిరుగుతూ తన విజయ అవకాశాలను మెరుగుపరుచుకున్నారు. అలాగే పీలేరు నుండి మాజీ ము ఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి సోదరుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మరోమారు ఎన్నికల బరిలోకి దిగినున్నారు. ఆయన ఒకసారి జై ఆంధ్ర పార్టీ తరఫున, మరోసారి తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. ఓటమినే విజయ సోపానంగా మార్చుకొని, మూడవ పర్యాయం పీలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. నగరి నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి, దివంగత గాలి ముద్దుకృష్ణమనాయుడు కుమారుడు గాలి భానుప్రకాష్ మరోసారి రంగంలోకి దిగనున్నారు. ఆయన గత ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి మంత్రి రోజా మీద స్వల్ప తేడాతో ఓడిపోయారు. ఈ పర్యాయం పలువురు అభ్యర్థులు పోటీ చేయడానికి ముందుకు వచ్చినా, చంద్రబాబు నాయుడు గాలి భాను ప్రకాష్ వైపు మొగ్గుచూపారు. ఆయన ఇప్పటికే నియోజకవర్గంలో విస్తృతంగా తిరుగుతున్నారు. చిత్తూరు నుండి కొత్తగా గురజాల జగన్ మోహన్ నాయుడు బరిలో దిగనున్నారు. చిత్తూరు టిక్కెట్టును ఈ పర్యాయం పలువురు ఆశించారు. గురజాల జగన్మోహన్ తో పాటు చంద్రప్రకాష్, ఎన్ పి జయప్రకాష్, బలిజ సామాజిక వర్గం నుంచి కాజూరు బాలాజీ, కటారి హేమలత, మాజీ ఎమ్మెల్యే సీకే బాబు కూడా టికెట్ రేసులో ఉన్నట్లు ప్రచారం జరిగింది. అయితే చివరి నిమిషంలో చంద్రబాబు నాయుడు కమ్మ సామాజిక వర్గానికి చెందిన జగన్మోహన్ నాయుడు పట్ల మొగ్గారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో నుంచి విద్యావంతుడు డాక్టర్ ఎంవి థామస్ తొలిసారిగా పోటీ చేయనున్నారు. ఆయన ఇటీవల పార్టీలో చేరినా, చురుగ్గా పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. గంగాధర నెల్లూరులో జరిగిన రా కదలి రా సమావేశంలో చంద్రబాబు నాయుడు థామస్ ను పొగడ్తలతో ముంచి చెత్తారు. ఆ సమావేశం విజయవంతం కావడంతో టికెట్టు వరించింది. ఇక తంబళ్లపల్లి స్థానం కోసం మాజీ ఎమ్మెల్యే శంకర్ మరో సారి పోటీపడ్డారు. అయితే నియోజకవర్గంలో శంకర్ సక్రమంగా పర్యటించకపోవడంతో శంకర్ ను అధిష్టానం పక్కన పెట్టింది. గతంలో టిడిపి నుండి వైసీపీలో చేరిన ప్రవీణ్ కుమార్ రెడ్డి కోసం తెలుగుదేశం పార్టీ ప్రయత్నం చేసింది. అయితే ఆయన ఆసక్తి చూపకపోవడంతో, మొలకల చెరువు మండలానికి చెందిన వ్యాపారవేత్త దసంపల్లి జయచంద్రారెడ్డి పట్ల పార్టీ ముగ్గు చూపింది. ఆయన మూడు నెలల కిందట తెలుగుదేశం పార్టీలో పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. ఉహించని విధంగా దసరపల్లి జయచంద్రా రెడ్డికి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం లభించింది.

## బొజ్జల కుటుంబాన్ని ఆదరించండి, తెలుగుదేశం పార్టీ మహిళా నేత బొజ్జల రిషిత రెడ్డి



తొట్టంబేడు, మేజర్‌న్యూస్: తొట్టంబేడు మండలం కాసారం కాసరం కొత్త హరిజనవాడ, కాసారం పాత హరిజనవాడ గ్రామాలలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్ధించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి కాసారం, కాసరం కొత్త హరిజనవాడ, కాసారం పాత హరిజనవాడ గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు,క్లస్టర్ ఇంచార్జి గాలి చలపతి నాయుడు, మునిరజ నాయుడు, మాజీ జడ్పీటీసీ వెంకటాచలం,జడ్పీటీసీ భర్త మునిరత్నం, ఏర్పేడు జడ్పీటీసీ తిరుమలయ్య గ్రామ నాయకులు భాస్కర్ నాయుడు,మాజీ సర్పంచ్ చెంచయ్య, మాజీ ఎంపీటీసి మదవయ్య,దివ్య,రత్నం నాయుడు, రాఘవులు, వెంకట రమణయ్య, గిరి, గోపాలయ్య, పి గోపాలయ్య, బాలాజీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల బుక్ లెట్లను ఆవిష్కరించిన టీటీడీ ఛైర్మన్



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ కపిలే శ్వరస్వామి వారి ఆలయంలో మార్చి 1 నుండి 10వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల బుక్ లెట్లను టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ భూ మన కరుణాకర రెడ్డి ఆవిష్కరించారు. తిరుపతిలోని పద్మావతి పురంలోని ఛైర్మన్ నివాసంలో శనివారం సాయంత్రం ఈ కార్యక్రమం జరిగింది.ఫిబ్రవరి 29వ తేదీ సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ప్రతిరోజూ ఉదయం 7 నుండి 9 గంటల వరకు, తిరిగి రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగను న్నాయి.ఈ కార్యక్ర మంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, తది తరులు పాల్గొన్నారు.బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు : తేదీ ఉదయం సాయంత్రం 01-03-2024 ఉదయం - ధ్వజారోహణం(మీనలగ్నం) రాత్రి - హంస వాహనం, 02-03-2024 ఉదయం - సూర్యప్రభ వాహనం, రాత్రి - చంద్రప్రభ వాహనం, 03-03-2024 ఉదయం - భూత వాహనం, రాత్రి - సింహ వాహనం, 04-03-2024 ఉదయం - మకర వాహనం, రాత్రి - శేష వాహనం, 05-03-2024 ఉదయం - తిరుచ్చి ఉత్సవం, రాత్రి - అధి కారనంది వాహనం, 06-03-2024ఉదయం - వ్యాఘ్ర వాహనం, రాత్రి - గజ వాహనం, 07-03-2024 ఉదయం - కల్పవృక్ష వాహనం, రాత్రి - అశ్వ వాహనం, 08-03-2024 ఉదయం - రథోత్సవం (భోగితేరు) రాత్రి - నందివాహనం, 09-03-2024 ఉదయం - పురుషామృగవాహనం కల్యాణోత్సవం, రాత్రి - తిరుచ్చి ఉత్సవం, 10-03-2024 ఉదయం - త్రిశూలస్నానం ధ్వజావరోహణం, రాత్రి - రావణాసుర వాహనం.

## మంత్రి సిఫార్సు చేసినా.. స్పందించని విద్యుత్ యాజమాన్యం

ఇంధన శాఖ ఆధ్వర్యంలో విధి విధానాల ఏర్పాటు, జీతభత్యాల చెల్లింపులు సత్వరమే అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లక్షల్లో పెరుగుతున్న కొత్త సర్వీసులు, వినియోగదారుల సంఖ్య ప్రతి జిల్లాలో కొత్తగా నిర్మాణంలోకి వచ్చిన సబ్ స్టేషన్లు,రిటైర్మెంట్ అయిన ఉద్యోగుల స్థానాల్లో ఖాళీలు ఇవన్నీ పరిగణలోకి తీసుకుంటే ఇప్పుడున్న మొత్తం ఉద్యోగులకు 30 శాతం ఎంప్లాయ్మెంట్ కావాల్సి ఉందన్నారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను 2014లోపు జాయిన్ అయినా వారికి రెగ్యులర్ చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విద్యుత్ రంగంలో అమలు చేయాలి. లేదంటే 1997 98 నుండి 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను వీలైనంతమందిని క్రమబద్ధీకరిస్తామని సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

మొదటిపేజీతరువాయి....

## చిత్తూరులో ఇద్దరు దిగ్గజాల మధ్య రసవత్తర పోటీ

చిత్తూరు నియోజకవర్గంలో అధికార వైసిపి ప్రతిపక్ష టిడిపిల మధ్య ప్రధానంగా పోటీ ఏర్పడింది చిత్తూరు నియోజకవర్గంలో బలిజ సామాజి వర్గానికి చెందిన వైసీపీ తరఫున ఎమ్మెల్యేగాప్రాతినిధ్య వహిస్తున్నారు నేనే పద్యంలో మరో మారు ఆరని శ్రీనివాసులు ధనవంతు ప్రయత్నాలు ముమ్మరంగా సాగించారు అయితే సామాజిక సమీకరణల నేపథ్యంలో ప్రముఖ వ్యాపారవేత్త విజయానందరెడ్డిని చిత్తూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా ఖరారు చేశారు ఈ సందర్భంగా సిటింగ్ ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు సభకు ప్రమోట్ చేస్తామని హామీ ఇవ్వడంతో లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు ఈ నేపథ్యంలో విజయానంద రెడ్డి చిత్తూరు నియోజకవర్గంలో తనదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకునేందుకు విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు ఇప్పటికే తన సొంత నిధులు కోట్లాది రూపాయలు వెచ్చించి నియోజకవర్గంలో పలు రకాల సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి కొనసాగిస్తున్నారు ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో ఎలాగైనా గెలుపు సాధించాలని ఆయన ప్రయత్నాలు సాగిస్తున్నారు అలాగే ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కూడా నియోజకవర్గంలో సమవుజ్జి అయిన ప్రముఖ పారిశ్రామికవేత్త వ్యాపారవేత్త అయిన జీజేయం ట్రస్ట్ ఛైర్మన్ గురిజాల జగన్మోహన్ ను ఆచితూచి టిడిపి అభ్యర్థిగా ఎంపిక చేస్తూ అధిష్టానం శనివారం ప్రకటించింది గురజాల జగన్మోహన్ కూడా గత కొంతకాలంగా నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో కోట్లాది రూపాయలు వెచ్చించి పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాజకీయాలకతీతంగా తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు ఎన్నికల్లో కూడా భారీ ఎత్తున ఖర్చు చేసేందుకు వైకాపా అభ్యర్థి విజయానంద రెడ్డి టిడిపి అభ్యర్థి గురజాల జగన్మోహన్ లో ఆర్థిక బలం కలిగి ఉండడంతో నియోజకవర్గంలో పోటీ రసవత్తరంగా సాధన ఉంది ప్రతిపక్షం టిడిపి తరఫున పలువురు అభ్యర్థులు అభ్యర్థిని ఆశించినప్పటికీ అధిష్టానం గురిజాల జగన్మోహన్ వైపై మొగ్గుచూపుతూ ఆయన్ని అభ్యర్థిగా ఖరారు చేసింది దీనితో అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలు జిల్లాలోని ప్రత్యేకంగా నిలవలు ఉన్నాయి అయితే జయాపజయాలు ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి.

## మార్చి 1న సీఎం రేవంత్ రెడ్డి సభ...

లకు అనుమతి ఇవ్వాలని దీనికి అవసర మైన రుసుమును తాము చెల్లించుతామని అనుమతి పత్రాన్ని అందజేశారు.- ఈ రెండు మైదానాలలో ఒకదానిని ఫైనల్ గా ఎంపిక చేసుకొని ఫిబ్రవరి 28 , 29 లలో భారీ సభా ప్రాంగణంగా తీర్చిదిద్దుకునేందుకు. ముందస్తు ప్రణాళిక కోసం సంసిద్ధం కానున్నారు. ఈ మహాసభకు ఏపీ సిసి ప్రెసిడెంట్ వైయస్ షర్మిల రెడ్డి , ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మాణిక్యం ఠాగూర్ లతోపాటు తమిళనాడు, కర్ణాటక , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు హాజరుకానున్నారని ఈ భారీ సభ మాజీ ఎంపీ డాక్టర్ చింతామోహన్ ఆధ్వర్యంలో మరియు పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లుఈ సందర్భంగా కాంగ్రెస్ నేత యార్లపల్లి గోపి మీడియాకు తెలియజేశారు. ఈ ఏర్పాట్లలో కాంగ్రెస్ నాయకులు లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు రవి , తిరుపతి నగర ఉపాధ్యక్షులు సమీ ఉల్లా , మున్వర్, తిరుపతి నగర ప్రధాన కార్యదర్శులు రమేష్ రెడ్డి , మహేష్ రాయల్ అలాగే తిరుపతి నగర కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ సిటీ నిర్మాణ పనులు వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ స్మార్ట్ సిటీ బోర్డ్ ఆఫ్ ఛైర్మన్ డా.జి. లక్ష్మీ శ



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** స్మార్ట్ సిటీ ని ర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలె క్టర్ మరియు తిరుపతి స్మార్ట్ సిటీ బోర్డ్ ఆఫ్ ఛైర్మన్ డాక్టర్ జి లక్ష్మీశ సంబంధిత అధికారు లను ఆదేశించారు. శనివారం ఉదయం తిరు పతి స్మార్ట్ సిటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ 33వ సమావేశం మెటర్నరీ హాస్పిటల్ సమీపంలోని మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి వర్చువల్ విధానంలో కలెక్టర్ మరియు తిరుపతి స్మార్ట్ సిటీ బోర్డ్ ఆఫ్ ఛైర్మన్ డాక్టర్ జి. లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పురోగతిలో ఉన్న 25 పనులు, శ్రీనివాస సేతు పనులు త్వరిత గతిన పూర్తి కావాలని అధికారు లను ఆదేశించారు. స్మార్ట్ సిటీ నిధులు మంజూరు కాబడిన పనుల వివరములను సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్ కలెక్టర్‌కు తెలియజేసారు.ఈ సమా వేశంలో డైరెక్టర్ లు అయిన ఎస్పీ మలికా గర్గ్, తుడా వి.సి వెంకట నారాయణ, పి యు ఎఫ్ ఐ డి సి మేనేజింగ్ డైరెక్టర్ బి.హా రిత, భారత ప్రభుత్వం నుండి నామినేట్ చేయబడిన డైరెక్టర్ రవిచంద్ర, అండర్ సెక్రటరీ ఇంజనీర్ ఇన్ చీఫ్ డాక్టర్ రమా శ్రీ, డాక్టర్ బి. రామచంద్ర రెడ్డి, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ వి.ఆర్. చంద్ర మౌళి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన

అటవీ, విద్యుత్, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనులు శాఖ మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి గతంలో కుప్పం పర్యటనలో ఇచ్చిన మాట ప్రకారం నీటిని కుప్పం నియోజకవర్గానికి నీరు అందించడంలో భాగంగా హంద్రీ నీవా కాలువ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కాలువ ద్వారా కుప్పం నియోజకవర్గంలో దాదాపు 54 చెరువులకు నీరు అందించే పరిస్థితి ఉందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కుప్పం నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛను నెర వేర్చేలా రామకుప్పం లో పూజా కార్యక్రమం నిర్వహించి హంద్రీ - నీవా నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. పాలారు ప్రాజెక్టు కూడా శంఖుస్థాపన చేయడం జరుగుతుందని, ఈ ప్రాజెక్టు పూర్తి అయినట్లైతే హంద్రి నీవా, పాలారు ప్రాజెక్టుల ద్వారా సాగు నీరు, త్రాగు నీరు కు ఇబ్బంది ఉండదని తెలిపారు. గాండ్ల కమ్యూనిటి భవన నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయించి రూ.3 కోట్లు నిధులు విడుదల చేసి భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో చిత్తూరు ఎంపి ఎన్. రెడ్డెప్ప, జెడ్ పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎం ఎల్ సి భరత్, పలమనేరు ఎం ఎల్ ఏ వెంకటెగౌడ్,రెస్కో ఛైర్మన్ సెంథిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రీసర్వే గడువులోపు పురోగతి సాధించాలి

## జిల్లాలో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు: జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ



**తిరుపతి రెవెన్యూ మేజర్‌న్యూస్:** రీ సర్వే, గృహ నిర్మాణ శాఖ, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్, ప్రాధాన్యత భవనాల నిర్మాణం తదితర సంబంధిత అంశాలపై ప్రణాళికా బద్ధంగా పని చేసి నిర్దేశిత గడువులోపు పురోగతి సాధించాలి అని, జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహిం చేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ సంబంధిత అధికారులను ఆదేశించారు. శని వారం ఉదయం సిఎస్ క్యాంపు కార్యా లయం విజయవాడ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధా న కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి వర్చువల్ విధానంలో రెవెన్యూ ఫేజ్ -3 రీ సర్వే, ఇనామ్ మ రియు ఫ్రీ హోల్డ్ ఆఫ్ అసైన్డ్ భూములు, పేదలం దరికీ ఇళ్ళు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్, గృహ ని ర్మాణ శాఖ లో గృహ నిర్మాణ పురోగతిపై, పంచా యితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖపై కరువు మం డలాల్లో ఉపాధి హామీ పథకం అమలు, వేసవిలో త్రాగునీటి కొరత లేకుండా తీసుకుంటున్న చర్యలు, ప్రాధాన్యత భవనాల పురోగతి, వైద్య ఆరోగ్య శాఖ కుటుంబం సంక్షేమంకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష, సంతృప్త స్థాయిలో అర్హులైన అందరికీ ఆరోగ్యశ్రీ కార్డుల డిస్ట్రిబ్యూషన్ అంశాలపై కలెక్టర్ల స్పందన వంటి పలు అంశాలపై సంబంధిత కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి దిశా నిర్దేశం చేయగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్, డిఆర్ఓ పెంచల కిషోర్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి మాట్లాడుతూ రీ సర్వే, గృహ నిర్మాణ శాఖ, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్, ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు, ఉపాధి హామీ పనులు తదితర సంబంధిత అంశాలపై ప్రణాళికా బద్ధంగా పని చేసి నిర్దేశిత గడువులోపు పురోగతి సాధించాలి అని, ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని అన్నారు. జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు పథక సంచాలకులు డ్వామా శ్రీనివాస ప్రసాద్, డిసిహెచ్ఎస్ ఆనంద మూర్తి, జిల్లా సర్వే అధికారి జయరాజ్, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి విజయ్ కుమార్, డిపిఎంఓ శ్రీనివాస్, జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయ కర్త రాజశేఖర్ రెడ్డి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పూతలపట్టు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే భర్తీగా రవి ప్రసాద్ దరఖాస్తు



**ఐరాల, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు అసంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తవణంపల్లి మాజీ ఎంపీపీ సి. రవి ప్రసాద్ దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. మరో రెండు నెలలు జరగనున్న ఎన్నికల్లో పూతలపట్టు ఎస్సీ నియోజకవర్గం నుంచి ప్రధాన పార్టీలైన అధికార వైకాపా ప్రతిపక్ష టిడిపి అభ్యర్థులు దాదాపుగా ఖరారు అయినట్లు స్పష్టమవుతుంది అధికార పార్టీ వైకాపా అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎం సునీల్ కుమార్ పేరు దాదాపుగా ఖరారు కావడంతో ఆయ న గత కొద్ది రోజులుగా నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారం సాగిస్తున్నారు. అలాగే ప్రతిపక్ష టిడిపి అభ్యర్థిగా సీనియర్ జర్నలిస్టు డాక్టర్ మురళీమోహన్ పేరు ఖరారు కావడంతో ఆయన కూడా నియోజకవర్గంలో నిజమే గెలవాలి, బాబు షూరిటీ భవిషత్ గ్యారంటీ వంటి కార్యక్రమాల లో భాగంగా ప్రతి రోజు విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారం సాగిస్తున్నారు. అలాగే రాష్ట్ర విభజన అనంతరం డీలపడ్డ కాంగ్రెస్ ప్రస్తుతం పిసిసి చైర్పర్సన్ వైయస్ షర్మిల ఆధ్వర్యంలో ఇప్పుడిప్పుడే పుంజుకుంటుంది ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయడానికి పలువురు పోటీ పడుతున్నారు.అందులో భాగంగా తవణంపల్లి మాజీ ఎంపీపీ రవి ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. తనకున్న పలుకుబడి రాజకీయ నేపథ్యంలో ఉపయోగించి ఎలాగైనా సీటు దక్కించుకొని పోటీ చేయాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది సర్పంచ్ గా రాజకీయ ఆరంగటం చేసిన రవి ప్రసాద్ ఎంపీటీసీగా తవణంపల్లి ఎంపీపీగా పనిచేశారు. ఈ నేపథ్యంలో తనకున్న రాజకీయ అనుభవం పలుకుబడితో నియోజవర్గంలో గెలుపు సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తూ అధిష్టానం కు దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే ఏపీ సి సి రాష్ట్ర కార్యదర్శి ఏ పరదేశి కూడా పూతలపట్టు నియోజకవర్గం అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి నుంచి పూతలపట్టు అసంబ్లీ నియోజక వర్గం 2019 వరకు ఎమ్మెల్యే టికెట్ ఆశ్రయించి న ఫలితం లేకపోవడం చేత 2024 ఎన్నికలలోనైనా పూతలపట్టు అసంబ్లీ నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అధిస్థానం అదేశిస్తే రవి ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పూతలపట్టు నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవ్వరి కేటాయిస్తుందో వేసి చూడాల్సి ఉంది.

## జయహెూ బిసి సభను విజయవంతం చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు ఈనెల 27న తిరుపతిలో ఏర్పాటు చేసే జయహో బిసి సభను విజయవంతం చేయాలని, ఈ సభకు పార్లమెంటుకు సంబంధించి ఏడు నియోజకవర్గాలలోని అన్ని బీసీ కమిటీలు బీసీ సం ఘాల నాయకులు ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చం ద్ర బాబు హయాంలో బీసీలకు అందించిన కార్యక్ర మాల బుక్లెట్ ను ఆవిష్కరించి మాట్లాడారు. తెలుగు దేశం పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ నుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీకి బీసీలు అండగా ఉన్నారని, నేడు చంద్రబాబు హయాంలో బీసీలకు పెద్దపీట వేస్తున్నాం న్నారు. రాష్ట్రంలోని బీసీలకు అత్యధికంగా లబ్ధి చేకూ రే విధంగా ప్రథమ స్థానం ఇస్తూ ఆర్థికంగా, రాజకీయపరంగా ఎదగనిచ్చింది టిడిపి అని గుర్తు చేశారు. నేడు వైసిపి పాలనలో చేతి వృత్తుల వారికి కనీసం పనిముట్లు అందించలేని స్థితికి వైసిపి దిగజారిపో యిందని మండిపడ్డారు. గత టిడిపి పాలనలో ఆద రణ పథకం ద్వారా చేతివృత్తుల కార్మికులకు అన్ని స దుపాయాలు అందజేసి ప్రోత్సహించింది చంద్రబాబు అన్నారు. వైసిపి బీసీ చైర్మన్ జంగా కృష్ణమూర్తి రాష్ట్రంలో బీసీలకు అన్యాయం జరుగుతుందని గుర్తించే ఆ పార్టీకి రాజీనామా చేశారన్నారు. బీసీలలోని అన్ని కులాలు రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని బీసీలు అన్ని విధాలుగా ఎదగాలంటే టిడిపిని బలపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 27న తిరుపతిలో తలపెట్టిన జయహో బీసీ సభకు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల బీసీ సోదరులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే టిడిపి బిసి జిల్లా అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ ఈనెల 4తేదీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జయ హెూ బిసి కార్యక్రమాన్ని ప్రారంభించారని, ఇందులో భాగంగా రాష్ట్రంలోని 956 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవ ంతంగా నిర్వహించి వైసిపి చేస్తున్న అరాచకం పాలన ప్ర జల్లోకి తీసుకువెళ్లి చైతన్యం చేశామన్నారు. తిరుప తిలో 27న జరిగే జయ హెూ బిసి సభను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి జిల్లా బిసి సంఘాల నాయకులు జగన్నాథం, ఆముదాల తులసీదాస్, సత్తు మధుసూదన్ యాదవ్,పాల్గొన్నారు.

## తిరుపతి అభివృద్ధికి సొమ్ము కేంద్రానిది.. సోకులు రాష్ట్ర ప్రభుత్వానిదా?

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి ఆదేశాల మేరకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వివరించాలన్న పిలుపుతో చేపట్టిన ప్రజాపోరు కార్యక్రమం శనివారం తిరుపతిలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద అలాగే ఐఎఎస్ మహల్ వద్ద ఉన్న నెహ్రూ నగర్ లో అట్టహాసంగా కొనసాగింది. ఈ సందర్భంగా ప్రజాపోరు జిల్లా కన్వీనర్ ఎస్.ముని సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తిరుపతి జిల్లాకు ఐషర్, ఐఐటి, ఐఐఐటీ, ఇండియన్ కలినరీ ఇన్స్టిట్యూట్ లను ఏర్పాటు చేసింది మోడీ ప్రభుత్వమేనని చెప్పారు. విద్యా కేంద్రంగా విరాజిల్లుతున్న తిరుపతిలో ఆణిముత్యాల్లాంటి ఈ నాలుగు సాంకేతిక విద్యాసంస్థలు విద్యార్థుల ప్రతిభను మరింత ప్రోత్సహించడానికి, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి, దేశ సాంకేతిక పరిజ్ఞానాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి దోహదం చేస్తాయని చెప్పారు. ఈ సంస్థల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం రూ 57.87 కోట్లు విడుదల చేసిందన్నారు. అలాగే భారత్ మాల ఫేజ్ వన్ కింద రేణిగుంట-పొయ్య-నాయుడుపేట మధ్య ఆరు లైన్లతో జాతీయ రహదారి- 71 విస్తరణ పనుల కోసం రూ 1863 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. తిరుపతి విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా అప్గ్రేడ్ చేసి తగిన సౌకర్యాలు కల్పించింది కూడా మోడీ ప్రభుత్వమేనని చెప్పారు. తిరుపతిని స్మార్ట్ సిటీ జాబితాలో చేర్చి 87 అభివృద్ధి ప్రాజెక్టులను కేటాయించి రూ 1695.70 కోట్లను కేటాయించింది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని చెప్పారు. తిరుపతిలోని రైల్వే స్టేషన్ ఆధునీకరణకు రూ 77 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. తిరుపతిలోని పేద ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించాలన్న సంకల్పంతో అమృత్ పథకం కింద 21,572 కొళాయిలను కేటాయించడం, మురుగునీటి పారుదల కోసం 16,439 కనెక్షన్లను ఇచ్చింది కూడా కేంద్ర ప్రభుత్వమేనని తెలియజేశారు. అయితే తిరుపతిలోని వైసిపి ఎమ్మెల్యే, నగరపాలక సంస్థ ప్రజాప్రతినిధులు తామే ఈ అభివృద్ధికి కారకులమని, తాము తప్ప ఇంకెవరు ఈ పనులు చేయలేరని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదం, దుస్సాహసం అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తమ పథకాలుగా చెప్పుకోవడం, తాము చేసినట్లుగా ప్రజలను నమ్మించడానికి ప్రయత్నించడం, తామే ప్రజా సేవకులు అనడం వారికే చెల్లిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంలోని తిరుపతి అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఇన్ని చర్యలు తీసుకుంటుంటే.... ఆంధ్ర రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అభివృద్ధి, ప్రజా సంక్షేమం ఏ స్థాయిలో ఉంటుందో విజ్ఞులైన, విద్యావంతులైన తిరుపతి ప్రజలు గుర్తించాలన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయడానికి ప్రజా పోరు కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన తెలియజేశారు. 2024 ఎన్నికల్లో ప్రజలు బిజెపికి మద్దతు ఇవ్వాలని అసత్య ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీహరి, ఓబిసి రాష్ట్ర నాయకులు చంద్రబాబు, పి చంద్రశేఖర్, కార్యదర్శి మల్ల కుప్పం శేఖర్, గుండాల గోపీనాథ్ మండల, అధ్యక్షుడు వేణు, తదితరులు పాల్గొన్నారు

## ఐ.ఆర్.ఎం ఐఐటి- నీట్ అకాడమీలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని ఐ.ఆర్.ఎంకళాశాలలో ఐఐటి- నీట్ పాస్ట్రాక్ కోర్సులో భాగంగా మంచి అనుభవజ్ఞులైన అధ్యాపకులును నియమించినట్లు కళాశాల చైర్మన్ బి. యం. దయానిధి తెలిపారు. రామకుప్పం గ్రామీణ ప్రాంతానికి చెందిన మహేంద్రరెడ్డి ఐ ఐ టీ కాన్పూర్ లో కెమిస్ట్రీ విభాగం నందు డాక్టరేట్ ను పొంది ఐఐటి- నీట్ లో 10 సంవత్సరాల అనుభవం ఉన్నటువంటి వారిని కెమిస్ట్రీ అధ్యాపకునిగా బెంగళూరు ఫస్ట్ యూనివర్సిటీ ఎక్స్- డీన్ డా,, శేఖర్ బాబూను జువాలజీ అధ్యాపకునిగా బెంగుళూరు కు చెందిన డా,, జగన్ మోహన్ రెడ్డి, బాటనిఅధ్యాపకునిగా రావడానికీ వైజాక్ కు చెందిన శ్రీనివాసులు, మ్యత్ మాటిక్స్ అధ్యాపకునిగా చిత్తూరుకు చెందిన సురేష్ పిళ్ళై ఫిజిక్స్ అధ్యపకులుగా రావడానికి అంగీకరించారని కళాశాల అకడమిక్ డైరక్టర్ డా,, మధుసుధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్థులకు తమ వంతు కృషితో నాణ్యమైన విద్యని ఐ ఆర్ ఎం ఐఐటి- నీట్ అకాడమీలో అందిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ సదవకాశాన్ని ఇంటర్ మిడియాట్ ఎంపిసి, బైపీసి, మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మతి లక్ష్మీ దేవి తెలిపారు.ఐఐటి- నీట్ అకాడమీ తరగతులు మార్చి 20 వ తేదీ నుండీ ప్రారంభం అవుతుందని తెలిపారు.



## లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాఘ పౌర్ణమి వేళ వైభవంగా శ్రీ సత్యనారాయణ వ్రతం



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాఘ పౌర్ణమి సందర్భంగా శ్రీ సత్యనారాయణ వ్రతంను భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. భక్తుల శోకదుఃఖంలు రూపు మాపి,ప్రతి ఇంట అష్టైశ్వర్యాలతో తులతూగాలని సామూహిక సత్యనారాయణ వ్రతం చేపడుతున్నట్టు సంస్థ ప్రతినిధి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యనారాయణ స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.గణపతి పూజ,గంటానాథం,జ్యోతి ప్రజ్వలన,దీపంనమస్కారం, సంకల్పం, ఆదిత్యపూజ, నవగ్రహ శాంతి తదితర పూజా కార్యక్రమంలు చేపట్టారు. పంచామృత అభిషేకం, చందనఅలంకరణ, అష్టోత్తరనామపూజలు, తులసి పత్రం యొక్క విశిష్టతను అర్చకులు,భక్తులకువిపుల ంగావివరించారు. తొండమాన్ చక్రవర్తి, కుమ్మరి దాస్ లాంటి భక్తులు గు రించి తెలిపారు.పాల్గొన్న వారి గోత్ర నామాలతో అర్చకులు అ ర్చన నిర్వహించి,సత్యనారాయణ వ్రతం యొక్క ప్రాముఖ్యతను నిర్వహించారు.పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి,అన్నదాన కార్యక్రమం చేపట్టారు.లోకా ఫౌండేషన్ ప్రజా సంబందాల అధికారి బొప్పన రమేష్,సంస్థ ప్రతినిధులు సునీల్ జి,లక్ష్మిజి,లోకేష్ జి ,ఆచార్య ఆనందగిరిజి పూజ కార్యక్ర మంను జయప్రదం చేసిన భక్తులకు ధన్యవాదములు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ పలమనేరు నియోజకవర్గం ప్రజపోరు...



వి.కోట మేజర్ న్యూస్ ...రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఈరోజు పలమనేరు నియోజకవర్గంలో ప్రజాపోరు కార్యక్రమాని పలమనేరు అసెంబ్లీ కన్వీనర్ గౌని వారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాని పలమనేరులో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూర్ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు సురపనేని జగదీశ్వర్ నాయుడు విచ్చేసి స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ నరేంద్రమోదీ మన జిల్లాకు మరియు పలమనేరులో జరుగుతున్న అభివృద్ధి జాతీయ రహదారులు,రైలు రోడ్డు,ఎక్స్ప్రెస్ హైవే, మరియు రాష్ట్రంలో లబ్ధి పొందుతున్న అనేక పథకాలు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నరేంద్ర మోడీ నేతృత్వంలో జరుగుతున్నది వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గం లోని ఆరు మండలాల నుండి వివిధ బాధ్యతల్లో ఉన్నటువంటి,మండల,జిల్లా,రాష్ట్రస్థాయి బాధ్యత గల నాయకులందరూ ఈ కార్యక్రమం నందు పాల్గొనడం జరిగింది..

## పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి



**రొంపిచెర్ల,మేజర్ న్యూస్:** మండలంలోని పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలని ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ తెలిపారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించారు. ఎంఎల్ హెచ్ పీలు, ఏ ఎన్ ఎం, ఆశా కార్యకర్తలకు పల్స్ పోలియో నిర్వహణ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. మార్చి 3న 0-5 సంవత్సరాల వయసు గలే పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. మండలంలో 2800 మంది పిల్లలకు 21 పల్స్ పోలియో కేంద్రాలలో పోలియో చుక్కలు వేసేందుకు గుర్తించామని అన్నారు. పిల్లలకు స్వల్పం గా జలుబు, జ్వరము ఉన్నా కూడా పోలియో చుక్కలు వేయించవచ్చన్నారు. ఎలాంటి ఇబ్బంది కలగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రెడ్డెప్పచ్చారి, ఎంఇఓలు ఇంద్రజ, శ్రీనివాసులు, ఐసీడీఎస్ సూపర్వైజర్ శిరీష, ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతికి అంగరంగ వైభవంగా పుట్టినరోజు వేడుకలు...

- పుట్టినరోజు వేడుకలలో అందరూ భాగస్వాములు అయ్యారా...?
- పుట్టినరోజు వేడుకలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారికి మాత్రమే సొంతమా...?
- పుట్టినరోజు వేడుకలు నిర్వహించేవారు తమని తాము దైవాంశ సంభూతులుగా ప్రకటించుకున్నారా...?

# కౌన్...?



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతికి 894వ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. 1130 ఫిబ్రవరి 24న తిరుపతి మహానగరం పుట్టినట్లు శాసనాలు ఉన్నాయి. పరమ పూజ్యులైన జగద్గురువులు శ్రీరామానుజాచార్యుల వారి దివ్య హస్తాలతో ప్రారంబించబడిన ఈ నగరం 894 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం శుభ పరిణామం. వేద పండితుల వేద ఘోషతో నాలుగు మాడ వీధుల్ని పావనం చేశారు. బ్రహ్మోత్సవాలను తలపించే విధంగా తిరుపతి ప్రజలందరూ సంతోషంగా పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. ప్రపంచంలో, దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక నగరానికి పుట్టినరోజు వేడుకలు జరపడం ఇదే ప్రథమం కావచ్చు. భజన మండల్లు, డప్పులు, కళారూపాలు, వేద ఘోష ఎటు చూసిన ఇసుకరాలనంత జనం అంతా బాగానే ఉంది కానీ...? మానవ మాత్రులం మనం పుట్టినరోజులు వేడుకలను జరుపుకుంటేనే ఇరుగుపొరుగు వారిని మనకు అందుబాటులో ఉన్న వారిని అందరిని పిలిచి వైభవంగా జరుపుకుంటాం. మరి అట్లాంటిది ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఒక మహా నగరానికి పుట్టినరోజు వేడుకలు నిర్వహించేటప్పుడు అందర్నీ భాగస్వాములుగా చేసుకోవాలి కదా అని ఇక్కడే పుట్టి, పెరిగి, తిరుపతి పై ప్రేమ ఉన్నవారు విమర్శిస్తున్నారు. అందర్నీ అధికారికంగా ఆహ్వానించాలి కదా అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి . ఈ పుట్టినరోజు వేడుకలను ఒక వై.సీ.పీ పాదయాత్రగా అభివర్ణిస్తున్నారే కానీ అందరి భాగస్వామ్యం ఇందులో కనబడడం లేదని పెదవి విరుస్తు న్నారు. ఎలాగో ప్రతి సంవత్సరం తిరుపతికి పుట్టినరోజు వేడుకలు జరపా లని నిర్ణయించుకున్నారు కదా అలాగే వేడుకలతో పాటు కొన్ని సేవా కార్యక్ర మాలు కూడా తోడైతే బాగుంటుందని ప్రజల ఆశిస్తున్నాను. పుట్టినరోజు వేడుకలు నిర్వహించే వారినీ అడుగడుగున పసుపు నీటితో పాదాభిషేకం చేశారు మరి ఆయనను స్వయంగా దైవంశ సంభూతులుగా ప్రకటించు కు న్నారా...? లేదా ప్రజలే ఆయనను దైవంశ సంభూతులుగా ఒప్పుకున్నారా? ఏది ఏమైనప్పటికీ పుట్టినరోజు వేడుకలు నబూతో ...నా భవిష్యతి ...అన్న విధంగా జరిగిన ఈ మహత్తర కార్యక్రమంలో అందరినీ భాగస్వాములుగా చేసి ఉంటే ఇంకా అద్భుతంగా ఉండేదని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# చిత్తూరు నగరానికి యూనివర్సిటీని తెప్పిస్తా

### చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ ఎంసీ విజయానంద రెడ్డి

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** తాను చిత్తూరు ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెంటనే చిత్తూరు నగరానికి యూనివర్సిటీని తెప్పించి తీరుతానని చిత్తూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎంసీ విజయానందరెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు చిత్తూరు నరానికి చెందిన ఐటీ ఉద్యోగులు, ఐటీ విద్యార్థులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విఎన్ఆర్ యువసేన ప్రతినిధులు శనివారం ఉదయం స్థానిక కొండారెడ్డిపల్లి లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఆ పార్టీ చిత్తూరు నియోజకవర్గ ఇంచార్జ్ విజయానందరెడ్డిని స్థానిక తిమ్మసముద్రం వరకు ఊరేగించారు. ఈ ఊరేగింపు ర్యాలీ స్థానిక పిసిఆర్ సర్కిల్ కోర్టు సర్కిల్ గాంధీ రోడ్డు ఇందిరానగర్ సంతపేట మీదుగా సాగింది. అనంతరం తిమ్మసముద్రంలో ఏర్పాటు చేసిన సభలో విజయానంద రెడ్డి ప్రసంగించారు. చిత్తూరు నియోజకవర్గంలో వందరులు సమృదిగా ఉన్నాయని అయితే గత పాలకులు వాటిని సరైన రీతిలో వినియోగించుకోకపోవడంతో అభివృద్ధి ఆమడ దూరంలో నిలిచిపోయిందన్నారు. అయితే తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత చిత్తూరును రాష్ట్రంలోని ఉత్తమంగా అభివృద్ధి చేసి తీరుతానని స్పష్టం చేశారు. ముఖ్యంగా వారానికోసారి పారిశుద్ధి కార్యక్రమాల్లో తానే స్వయంగా పాల్గొని నగరం పరిశుభ్రంగా ఉండేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. కాగా ఈ కార్యక్రమంలో చిత్తూరు నగర మేయర్ అముద, కార్యక్రమ నిర్వాహకులు శివారెడ్డి, సాయిరెడ్డి, రోహిత్ రెడ్డి,



అమర్నాథరెడ్డి, జ్ఞానజగదీష్, పులికంటి గోపి, ఎన్ జయశేఖర్ రెడ్డి, కుమార్, శరవణ, చిత్తూరు సహకార ప్రింటింగ్ ప్రెస్ పాలకమండలి మాజీ చైర్మన్ గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.** శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ కళాశాలను ప్రారంభించి 25 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనా కార్యక్రమం నగరంలోని స్థానిక సీతమ్స్ కళాశాల ఆవరణలోప్రిన్సిపాల్ వెంకటాచలపతి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీతమ్స్ కళాశాల పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ వెంకటాచలపతి మాట్లాడుతూ జూనియర్లు తమ లక్ష్యాలను సాధించడానికి సానుకూల మార్గంలోకి వెళ్లడానికి పూర్వ విద్యార్థులు మద్దతు ఇవ్వాలని సూచించారు. వారి విజయ సమయంలో వారు ఎదుర్కొన్న పోరాటాలు ఏమిటి వారి లక్ష్యాలను చేరుకోవడానికి వారి సమస్యలను ఎలా అధిగమించారు. వారు యువ తరానికి ప్రేరణగా ఉండాలని వివరించారు. అనంతరంసీతమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎన్. వెంకట చలపతి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను జూనియర్లతో పంచుకోవాలి వారి పరిశ్రమలలో వారి నిజ సమయ అనుభవాలు ఏమిటి, వారు తమ పోరాటాలను ఎలా ఎదుర్కొన్నారు. పూర్వ విద్యార్థుల సమావేశం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి, వారు ఈ కళాశాలలో తమపాత రోజులు ఎలా గుర్తుంచుకోగలరు. పూర్వ విద్యార్థులందరూ వారి నైపుణ్యాల ఆధారంగా వారి కంపెనీలలోని జూనియర్లను సూచించాలని తెలియజేసారు. పూర్వ విద్యార్థులు కూడా తమ కళాశాల రోజుల్లో తమ అనుభవాలను జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సీతమ్స్ అకడమిక్ డీన్ డాక్టర్.ఎం. శరవణన్ , అధ్యాపకులు, పూర్వ ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేసినందుకు కళాశాల చైర్మన్ కె. రంగనాదం , విద్యా సలహాదారు కె ఎల్ నారాయణ , మేనేజింగ్ ట్రస్టీ డి ఎ. కల్పజ , సెక్రటరీ డి కె బద్రి నారాయణ అభినందించారన్నారు

# జీడీ నెల్లూరు నియోజకవర్గంలో వైకాపా టికెట్ కోసం ఆశావాహుల కుస్తీ...

**- రోజు రోజుకు తెరపై కొత్త అభ్యర్థుల పేర్లతో పెరుగుతున్న పోటీ**

**- టికెట్ను ఆశిస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే...**

**- ఎవరి ప్రయత్నాలు వారివి... అయోమయంలో నియోజకవర్గ వైకాపా నాయకులు...**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లాలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ నియోజవర్గం కావడంతో టికెట్ కోసం రోజురోజుకు తెరపై కొత్త అభ్యర్థుల పోటీలతో, అటు నియోజకవర్గంలో వర్గ విభేదాలతో స్థానిక సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రయత్నాలు ముమ్మరంగా సాగు తూ ఉన్నాయి. ఎమ్మెల్యే టిక్కెట్ ను ఆశిస్తున్న ఆశావా హులు ఎవరికివారు ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నా రు. దీంతో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో టికెట్ కోసం ఆశావాహులు కుస్తీ పడుతున్నారని చెప్పవచ్చు, దాదాపు ఆరుగురుకి పైగా గంగాధర్ నెల్లూరు నియోజక వర్గ ఎమ్మెల్యే టికెట్ కోసం తమ ప్రయత్నాలు చేస్తున్నారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బలమైన కేడర్ ఉండడంతో పాటు ప్రస్తుతం ఎంతో రాజకీయ అనుభవజ్ఞులైన రాజకీయ నేతలు ఉండడంతో ఈ టికెట్‌కి గిరాకీ పెరిగిందని చెప్పవచ్చు. దాదాపు ఆరుగురికి ఈ టికెట్టుకు ఆశిస్తున్నారంటే పోటీ ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుందని చెప్పవచ్చు. ఇప్ప టికై నా తెలుగుదేశం పార్టీ కొత్త అభ్యర్థిగా గంగాధర్ నెల్లూరు నియోజవర్గ నికి డాక్టర్ థామస్ పేరు తీసుకొని రావటం జరిగింది. వైకాపా టిక్కెట్ను ఆశించిన వారిలో కొంత మంది తెలుగుదేశం పార్టీ టికెట్‌పై గురిపెట్టినట్టు తెలు స్తుంది. వైకాపాలో ఇప్పటి వరకు ఉన్న ఆశావాహం తోపాటు ఆ సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. టికెట్ ఆశిస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే తో పాటు పలువురు కొత్త అభ్యర్థులు కూడా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో వైకాపా పార్టీతో బలమైన నేతల ఆశీస్సులతో పార్టీ అధిష్టా నం వద్ద తమ వ్యూహాలను రూపొందించుకునే ప్రయ త్నాలు చేస్తున్నారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఆరు మండలాల్లోని పురుషులు ఓటర్లు101710, మహి ళల ఓటర్లు102918, నియోజవర్గం మొత్తంలో 204 635 మంది ఓటర్ల ప్రజానీకం ఉన్నారు. అయితే నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు కావడంతో ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉన్న ప్రజలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని అన్న ఆశాభావంతో ఆ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు ప్రచారాలు ముమ్మరం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అయోమయంలో ఉన్న వైకాపా క్యాడర్ అభ్యర్థుల పేర్ల ప్రకటించి అధిష్టానం సస్పెన్షన్‌కు తెర తీస్తుందోనని పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే టికెట్ కోసం సెట్టింగ్ ఎమ్మెల్యే నారాయణస్వామి తనకు పార్టీ అధిష్టానం నుండి సిగ్నల్ ఇచ్చిందని పలు పర్యాయాలు చెబుతూ ప్రచారం చేస్తున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపన నుండి పార్టీని వీడకుండా పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ మూడోదఫా ఎమ్మెల్యే టికెట్ అధిష్టానం తనకే కేటాయిస్తుందని ఆశాభావంతో ముందుకెళు తున్నారు. అయితే పెనుమూరు మండలంలో మాజీ ఎంపీ మహాసముద్ర కుటుంబం రాజకీయంలో పెద్ద దిక్కు అయిన జ్ఞానేంద్ర రెడ్డితో వర్గ విభేదాలు ఏర్పడడంతో సె ట్టింగ్ ఎమ్మెల్యే నారాయణ స్వామి పై మండలంలో వ్యతి రేకంగా ఉన్న నాయకులంతా ఏకమై ఆయనపై అధిష్టా నం పెద్దల వరకు ఫిర్యాదు చేయడం చేయడం జరిగింది. ఇదిలా ఉండగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి కుతూహలమ్మ అక్క కొడుకు అయినా రాజేష్ ను నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలంటూ అధిష్టానం పెద్దల తో నారాయణస్వామి వ్యతిరేక వర్గ నాయకులు మంతనాలు జరిపారు. ఇది ఇలా ఉండగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి అసమ్మతి వర్గంలో బావమరిదైన సుబ్రహ్మణ్యం ఆయనపై వ్యతిరేక నిరసనను చేపట్టారు. దీంతో నియోజకవర్గంలో పలు మండలంలో నారాయణ స్వామి పై వ్యతిరేకంగా సహన కార్యక్రమాలు చేపట్టారు. ఇలా ఉండగా పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే మొదటి జాబితాల గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా సెట్టింగ్ ఏం ఎంపీ రెడ్డప్ప పేరు ఖరారు చేసింది, చిత్తూరు ఎంపీ స్థానంలో సెట్టింగ్ ఎమ్మెల్యే నారాయణస్వామి పేరు ఖరారు చేయడంతో మండలంలో మరింతగా మరింతగా వర్గ విభేదాలు పచ్చ గడ్డి బొగ్గుమన్నట్టు వ్యతిరేకత నిరసనలు చేపట్టారు.



గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో
ఎస్సీ రిజర్వ్ వైకాపా ఎమ్మెల్యే టికెట్ కోసం పోటీ పడుతున్న అభ్యర్థులు

గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే టికెట్ పై స్థానిక ఎమ్మెల్యే అసమ్మతి నిరసనసగా రంజుకుంటున్న నేపథ్యంలో ఇటీవల తిరుపతి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో ప్రభుత్వ సలహాదారుడు మాజీ ఎంపీ జ్ఞానేందర్ రెడ్డి, నియోజవర్గ ఎమ్మెల్యే డిప్యూటీ నారాయణస్వామి చేతులు కలుపుకోవటంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు మారాయని కింద స్థాయి వైకాపా క్యాడర్ నాయకులు భావించారు. అయితే గత రెండు నెలలుగా నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ కోసం అధిష్టాన లో మంతనాలు చేసిన మాజీ ఎమ్మెల్యే కుతువులమ్మ అక్క కొడుకు రాజేష్ ను సత్యవేడు నియోజకవర్గ పరిశీలి కొడుగా పదవి కట్టడంతో, అలాగే వైద్యాధికారిగా యాగలతా రెడ్డి పేరు తేరా పైకి రావడంతో రాజకీయ సమీకరణలో ఎమ్మెల్యే టికెట్ అభ్యర్థుల పేర్లపై ఆశావాహుల పోటీ తత్వం పెరిగింది. వైకాపా పార్టీ స్థాపన నుండి ప్రభుత్వ సలహాదారులుగా తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీ శివప్రసాద్ చెల్లెలు పద్మజా రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి పేరు తెరపైకి రావడంతో జీడి నెల్లూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కోసం కొత్త అభ్యర్థుల పేర్లు తలపైకి రావడంతో, మరికొందరి పేర్లు తెర వెనుక ఉండడంతో ఆశావాహుల కుస్తీలు పడడం జరుగుతుంది. ఇదిలా ఉండగా గంగాధర్ లో నియోజకవర్గంలో మహిళా అభ్యర్థుల పేర్లు కవిత రావడంతో ఎమ్మెల్యే కుమార్తె కృపా లక్ష్మి పేరు కూడా చేర్చాలని ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. ఇక తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా థామస్ పేరు ఖరారు అయితే, పొత్తుల్లో భాగంగా జనసేన పార్టీ అభ్యర్థిగా ఉన్న పొన్న యుగంధర్‌కు మొండి చేయి చూపడంతో చివరి నిమిషంలో దేశం పార్టీ అభ్యర్థిగా థామస్ను ఖరారు చేశారు. అధికార పార్టీలో ప్రత్యర్థి అభ్యర్థి ఎవరో అనేది వేచి చూడాల్సి ఉంది. ఏది ఏమైనప్పటికీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే టికెట్ కోసం పెరుగుతున్న పోటీ వల్ల రోజు రోజుకు మలుపు తిరుగుతూ ఉండడంతో కేడర్లోని నాయకులు అయోమయంలో పడ్డారని చెప్పవచ్చు.

## జీడి నెల్లూరు టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** టిడిపి, జనసేన ఉమ్మడిగా శనివారం ప్రకటించిన జాబితాలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా డాక్టర్ విఎం థామస్ ను టిడిపి జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దీంతో నియోజకవర్గంలో నెలకొన్న ఉత్కంఠతకు పరిష్కారం లభ్యమైంది. డాక్టర్ థామస్ నియోజకవర్గంలోని కార్వేటి నగరం మండలం నకు చెందిన వారు. వృత్తిరీత్యా వైద్యుడు. చెన్నై నగరంలో డాక్టర్ గా కొనసాగుతున్నారు. నాలుగు నెలల క్రితం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గంగాధర నెల్లూరు నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టిని సారించి నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలను డాక్టర్ థామస్‌కు అప్పజెప్పారు. అయినప్పటికీ డాక్టర్ థామస్‌కు పార్టీ టికెట్టు రాకుండా అడ్డుపడుతున్నారన్న వార్తలు గుప్పుమన్నాయి. ఇటీవల గంగాధర నెల్లూరు మండలంలో నిర్వహించిన రా కదలిరా బహిరంగ సమావేశం విజయవంతం కావడంతో అందుకు సహకరించిన థామస్ ను నారా చంద్రబాబు నాయుడు హైదరాబాదుకు పిలిపించుకుని దశ దిశ నిర్దేశం చేశారు. శనివారం ప్రకటించిన జాబితాలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ పేరు చోటు చేసుకోవడంతో నియోజకవర్గంలోని పలువురు తెలుగు తమ్ముళ్లు థామస్‌కు అభినందనలు తెలిపారు.

## అభయ హస్తాలతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని సిఆర్ కండ్రిగ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి శనివారం భక్తులకు అభయ హస్తాలతో దర్శనమిచ్చారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. కార్యనిర్వహకులు సుబ్రహ్మణ్యం రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాత్రి నందు భజన కార్యక్రమంతో భక్తులను అలరింపజేశారు.



## ఘనంగా కుమారధార తీర్థ ముక్కోటి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయానికి వాయవ్యదిశలో వెలసివున్న కుమారధార తీర్థ ముక్కోటి శనివారం ఘనంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మాఘ మాసంలో పూర్ణిమనాడు కుమారధారతీర్థ ముక్కోటిని నిర్వహించడం ఆనవాయితీ. ఈ పర్వదినాన ప్రకృతి సౌందర్యాల నడుమ నిర్వహించే కుమారధార తీర్థాన్ని దర్శించి, స్నానమాచరిండాన్ని భక్తులు ప్రత్యేక అనుభూతిగా భావిస్తారు. ఈ సందర్భంగా భక్తులు కొండమార్గాల్లో సౌకర్యవంతంగా నడిచేందుకు వీలుగా ఇంజినీరింగ్, అటవీ విభాగాల అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో పాపవినాశనం డ్యామ్ వద్ద ఉదయం 6 గంటల నుండి భక్తులకు పొంగళి, ఉప్మా, సాంబారన్నం, పెరుగన్నం, పాలు, తాగునీరు అందించారు. శ్రీవారి సేవకుల సాయంతో భక్తులకు వీటిని అందజేశారు. మార్గమధ్యంలో తాగునీటిని అందుబాటులో ఉంచారు. పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుని టీటీడీ భద్రతా విభాగం అధికారులు తగిన భద్రతా ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టారు. తీర్థం వద్ద ప్రథమచికిత్స కేంద్రాన్ని ఏర్పాటుచేసి అవసరమైనవారికి మందులు అందించారు.

**ప్రాశస్త్యం :** వరాహ, మార్కండేయ పురాణాల ప్రాకారం ఒక వృద్ధ బ్రాహ్మణుడు శేషాచల గిరుల్లో ఒంటరిగా సంచరిస్తుండేవాడు. శ్రీ వేంకటేశ్వరస్వామివారు ప్రత్యక్షమై "ఈ వయస్సులో చెవులు వినిపించవు, కళ్లు కనిపించవు.. అడవిలో ఏం చేస్తున్నావు" అని ప్రశ్నించారు. యజ్ఞయాగాలు ఆచరించి దైవరుణం తీర్చుకోవాలనే తలంపుతో ఉన్నాను అని వృద్ధుడు బదులిచ్చాడు. అనంతరం స్వామివారి సూచన మేరకు ఈ తీర్థంలో వృద్ధుడు స్నానమచరించగా 19 ఏళ్ల నవ యువకుడిగా మారిపోయాడు. ముసలి వయసు నుంచి కౌమార్యంలోకి మారిపోవడం వల్ల ఈ తీర్థానికి 'కుమర ధార' అనే పేరు వచ్చింది. పద్మ, వామన పురాణాల ప్రకారం దేవలోకం సేనాధిపతి శ్రీ కుమారస్వామి రాక్షసుడైన తారకాసురుడి సంహారం తరువాత శాపవిమోచనం కోసం ప్రయత్నించాడు. శివుని సూచన మేరకు శేషాచల పర్వాతాల్లోని వృషాద్రిలో తపస్సు చేశాడు. అనంతరం ఈ తీర్థంలో స్నానమాచరించి శాపవిమోచనం పొందారు. సాక్షాత్తు కుమారస్వామివారు స్నానం చేయడం వల్ల ఈ తీర్థానికి 'కుమారధార' అనే పేరు స్థిరపడింది.



## గంజాయి ముఠా అరెస్ట్.. పది కిలోల గంజాయి స్వాధీనం

**- డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి**

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ముఠాను రెండవ పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి నాలుగు లక్షల 50 వేల రూపాయల విలువ చేసి 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి శనివారం స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిందితులను, స్వాధీనం చేసుకున్న గంజాయిని మీడియా ముందుంచారు. చిత్తూరు పట్టణంలో యువతకు అక్రమంగా గంజాయి విక్రయించి, వారిని బానిసలుగా చేస్తున్న అక్రమ గంజాయి అమ్మకాలను, రవాణా చేస్తున్న వ్యక్తులపై ఉక్కుపాదం మోపి పూర్తిగా అరికట్టుటకు, సదరు అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులపై నిఘా ఉంచి, వారిని పట్టుకొనుటకు చిత్తూరు జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల చిత్తూరు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉలసయ్య సిబ్బంది కలసి చిత్తూరు పట్టణ శివారు ప్రాంతాలలో గంజాయి అక్రమ అమ్మకాల గురించి రాబడిన సమాచారం పై పోలీస్ స్టేషన్ సిబ్బంది తో పాటుగా చిత్తూరు పట్టణం లోని బాన్స్ హొటల్ సమీపంలో దాడులు నిర్వహించి నలుగురుని (తులసీరామన్ అలియాస్ లడ్డు (29), చరణ్ కుమార్ (22), మాధవ వయస్సు (20), కణ్ణ (36)లను అరెస్టు చేశారు. దాడులలో పట్టుబడిన వ్యక్తులు చెప్పిన నేర ఒప్పుకోలు యొక్క వివరాల మేరకు వారికీ చిత్తూరు టౌన్ కి చెందిన పాండ్యా అను అతను వైజాగ్ ఏజెన్సీ ఏరియా నుంచి గంజాయిని అక్రమంగా కొనుగోలు చేసి, పై వారి ద్వారా చిత్తూరు పట్టణంలో ప్రజలకు ఎక్కువ రేట్లకు అమ్ముతునట్టు తెలిసినది, సదరు వ్యక్తులు చాల కాలంగా చిత్తూరు పట్టణంలో రహస్యంగా గంజాయి వ్యాపారం చేస్తునట్టు తెలిసినది. ముద్దాయిలను అరెస్టు చేసిన సమయంలో వారి వద్ద నుండి సుమారు 10 కేజీల గంజాయి, ఒక మోటర్ సైకిల్ విలువ నాలుగు లక్షల రూపాయల విలువ చేయునన్ని తదుపరి చర్యల నిమిత్తం కేసు నమోదు చేసి, ముద్దాయిలను అరెస్టు చేసి, గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగినది. దర్యాప్తులో భాగముగా వారిని కోర్ట్ ఎదుట హాజరు పరచడం జరిగిందన్నారు.

## కార్వేటి గంగమ్మ ఆలయం పౌర్ణమి పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం టీకేయంపేట పంచాయతీ పరిధిలో ఉన్న రాజుల కండి గ్రామంలో వెలిసిన కార్వేటి గంగమ్మ ఆలయంలో పౌ ర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహిం చారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు, కార్వేటి నగరంలో బౌండ్ వీధుల వెలసిన సీతా లక్ష్మణ సమేత కోదండ రామస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ వ్రతం కార్యక్రమాన్ని వేద పండితులు నిర్వహించారు. ఆలయం దర్శిం చుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు అది సంఖ్యలో పాల్గొన్నారు.



## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో బెంగళూరు చెందిన చక్రవర్తి వారి కుటుంబ సభ్యులు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ అధికారి మాట్లాడుతూ భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి శనివారం ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

**- ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ పోస్టర్లు ఆవిష్కరణలో విసి భారతి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈనెల 26 నుంచి మార్చి రెండు వరకు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం, 11 ,12 తేదీలలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు శ్రీపద్మావతి విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, విసి డి.భారతి తెలిపారు. ఈ మేరకు శనివారం ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం, ఇంటర్నేషనల్ సదస్సుకు సంబంధించిన పోస్టర్లను మహిళ విశ్వవిద్యాలయం అధికారులతో కలిసి ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజని, కోఆర్డినేటర్ డిఎస్టీ- క్యూరి- ఏఐ సెంటర్ ఆచార్యా ఎస్.జ్యోతి, అసిస్టెంట్ కోఆర్డినేటర్ డిఎస్టీ- క్యూరి- ఏఐ సెంటర్ డాక్టర్.పి.భార్గవి, డిఎస్టీ- క్యూరి- ఏఐ సెంటర్ మెంబర్స్ ఆచార్యా కె.ఉష రాణి, ఆచార్యా ఆర్.ఉష, డాక్టర్ జె.సూర్య కుమార్ పోస్టర్ ఆవిష్కరణలో ఉన్నారు.

## జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సరస్వతి పూజ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పాఠశాల సరస్వతి పూజను ప్రధా నోపాధ్యాయులు గాయత్రీ దేవి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం నందు ప్రధా నోపాధ్యాయులు మాట్లాడుతూ రాబోవు పరీక్షలందు విద్యార్థులు అందరూ చక్కగా పరీక్షలు రాసి అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఈ పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యా తలు తీసుకు రాగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పిజిటి ఉపాధ్యాయులు శ్రీనివాసులు, శ్రీహరి, దాము, మునీంద్ర, కన్నయ్య, రవి, వేణుగోపాల్ రెడ్డి, శశి కపూర్, కోమలేశ్వరి, తదితర పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**- ప్రజాప్రగతి ట్రస్ట్ శ్రీకాళహస్తి డివిజన్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం టిఎంవి కండ్రిక గ్రామంలో ప్రజాప్రగతి ట్రస్ట్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా బాల్యవివాహాల నిషేధ చట్టం 2006 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ప్రజా ప్రగతి ట్రస్ట్ శ్రీకాళహస్తి డివిజన్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో గ్రామీణ ప్రాంతాల్లో గిరిజన కాలనీలో నిరక్షరాస్యత పేదరికం మేనరికం మూఢనమ్మకాలు వలన బాల్యవివాహాలు నిర్వహిస్తున్నారని ఇది చట్టరీత్యా నేరమని వీరిలో అవగాహన చైతన్యం కోసం గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు జరగకుండా ప్రభుత్వ శాఖల తో పాటు కృషి చేస్తున్నామని తెలిపారు, 18 సంవత్సరాల నుండి వరకు అమ్మాయిలు 21 సంవత్సరాలు నిండే వరకు అబ్బాయిలు వివాహం చేసుకోరాదని తెలిపారు విద్యతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు, తిన్న తరంలోనే బాల్య వివాహాలు చేసుకున్న వారికి గృహహింస వేధింపులు, కుటుంబ పోషణ భారమై జీవితాలు పై విరక్తి చెంది ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మహత్యలు కూడా పాల్పడుతున్నారని తెలిపారు వీటిని నివారించాలని తెలిపారు కమ్యూనిటీ హెల్త్ సూపర్వైజర్ ఆసియా బేగం మాట్లాడుతూ బాల్య వివాహాలు వలన 15 సంవత్సరాలలో పిల్లలు బాలికల్లో ప్రసూతి మరణాలు శిశు మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు, అంగన్వాడి కేంద్రం టీచర్ తనుజ మాట్లాడుతూ పిల్లలు కిషోర్ బాలికలు ఎట్టి పరిస్థితిలోనూ బాల్యవాహాలు చేసుకోవద్దని తెలిపారు అనంతరం బాల్యవివాహాల నిషేధ చట్టం 2006 పై పోస్టర్లు విడుదల చేసి మహిళలు కిషోర్ బాలికలు గర్భిణీ స్త్రీలు ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది విజయ కుమారి, భాగ్యమ్మ, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య అవసరం

**- కళాశాల వ్యవస్థాపకులు లోకేష్ రెడ్డి**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో కళాశాల వ్యవస్థాపకుడు లోకేష్ అధ్యక్షతన సీఎన్ఆర్ కళాశాల వార్షికోత్సవ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత తెలుగు అధ్యాపకులు మహాకవి, చంద చక్రవర్తి బిరుదాంకితులు విద్వాన్ మునస్వామి మాట్లాడుతూ క్రమశిక్షణ విలువలతో కూడిన విద్య అవసరమన్నారు. విద్యావంతుడు వాసన కలిగిన పుష్పము




లాంటివాడు అన్నారు. విద్యార్థులు శక్తిసామర్థ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆలోచనా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులకు నిర్లక్ష్యం పనికి రాదు అన్నారు. కాలాన్ని వృధా చేయకూడదు కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల వ్యవస్థాపకులు లోకేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు మంచి అలవాట్లను నేర్చుకోవాలన్నారు. పెద్దల పట్ల గౌరవ మర్యాదలను అలవర్చుకోవాలన్నారు. ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మస్థైర్యాన్ని, ఆత్మగౌరవాన్ని, విశాల దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. శ్రద్ధ ఆలోచన జ్ఞానాన్ని అలవర్చుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు పనులు వాయిదా వేయకుండా సక్రమంగా మంచి ప్రవర్తన నడవడిక కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి భావితరాల పౌరులుగా కలగాలని విద్యార్థు లకు బోధన చేశారు. కళాశాలకు వచ్చే ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విశ్రాంత తెలుగు పండితులు మాతయ్య, ప్రిన్సిపల్ రామచంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 20 మంది విద్యార్థులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు

**- విద్యార్థులను అభినందించిన విసి జిఎస్ఆర్ కృష్ణమూర్తి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సంస్కృత విద్యను బోధించడంలో అగ్రగామిగా ఉన్న జాతీయ సంస్కృత విద్యాలయంలో 2020-22వ సంవత్సరంలో బి.ఇడి చేసి ఒరిస్సా గవర్నమెంట్ విడుదల చేసిన స్కూల్ టీచర్ నోటిఫికేషన్ లో పరీక్షలు రాసి ఉత్తీర్ణులై ఉపాధ్యాయ పోస్టులకు 20 విద్యార్థులు సెలెక్ట్ అయ్యారు. వీరికి ఒరిస్సా అక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సమావేశంలో నియామక పత్రాలు అందుకున్నారు. ఉపాధ్యాయ ఉద్యోగం లభించిన విద్యార్థులు మాట్లాడుతూ జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించడం తోనే, తమకు ఉద్యోగ అవకాశం లభించిందన్నారు. అక్కడ అధ్యాపకులు తమకు ప్రతి అంశాన్ని చాలా చక్కగా బోధనతోనే ఈరోజు ఉపాధ్యాయులుగా ఉద్యోగం లభించడం హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్.జె. రమాశ్రీ ఉద్యోగం పొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం శిక్ష విభాగం డీన్ ప్రొఫెసర్.ఎన్.లత విభాగ అధ్యక్షురాలు ప్రొఫెసర్ కె. కాదాంబిని ఇక్కడ బి.ఇడి పొంది, విద్యార్థులు ఉద్యోగం సాధించడం విభాగానికి ఎంతో గర్వకారణం అని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలోని అధికారులు, అధ్యాపకులు ఉద్యోగం పొందిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



## ఎస్సీల అభివృద్ధికి నిరంతరం కృషి

**- శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి**

శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి మండలం ఊరందరు గ్రామంలో శ్రీకాళహస్తి ఏర్పేడు, తొట్టంబేడు మండలాలకు సంబంధించి యస్సి సెల్ నాయకులు ఆత్మీయ సమావేశం బొద్దల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి ఆత్మీయ పలకరింపు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధ రాజ దత్తాత్రేయ స్వామి ఆలయంలో ఘనంగా మాఘ పౌర్ణమి వేడుకలు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం రౌతు సూరమాల గ్రామంలో వెలిసియున్న శ్రీ సిద్ధరాజ దత్తాత్రేయ స్వామి ఆలయంలో శనివారం మాఘ పౌర్ణమి పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు ,పూజలు నిర్వహించడం జరిగింది. భక్తులు శ్రీ గురు చరిత్ర పారాయణం, సిద్ధమంగళ స్తోత్రం పఠించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## జలజీవన్ మిషన్ ద్వారా తీరిన మంచినీటి సమస్య



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని శెట్టిపేట గ్రామపంచాయతీ యర్రప్పల్లిలో గతంలో ఎప్పుడో వేసిన బోరు బావిలో నీళ్ళు సరిగా రాక గ్రామస్తులు మంచినీటి కోసం చాలా ఇబ్బందులు పడేవారు.ఐతే ఈ సమస్యను సర్పంచ్ ఓబుల్ రెడ్డి దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్ళగా అతను ఈ సమస్యను శాసన సభ్యులు, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి తెలియజేయగా జలజీవన్ మిషన్ పథకముద్వారా గ్రామానికి బోరుమంజూరీ చేయించడం జరిగింది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ,యం.పి మిథున్ రెడ్డి,జడ్పిటీసి నడింపల్లి దామోధర్ రాజుల ఆశిస్సులతో నేడు బోరుమోటారు బిగించడం జరిగింది.నీళ్ళు పుష్కలంగా వస్తున్నాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు సమస్యకు శాస్వత పరిష్కారం చూపిన వారందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డికి ఘన స్వాగతం

**- వై.యస్.ఆర్.సిపి రాష్ట్ర కార్యదర్శి పిఎన్ నాగరాజు**



**వి.కోట, మేజర్‌న్యూస్:** కుప్పం పర్యటన నిమిత్తం వి.కోట మీదగా విచ్చేసిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వి.కోట వై.యస్.ఆర్ కూడలి నందు వై.యస్.ఆర్.సిపి రాష్ట్ర కార్యదర్శి పి.యన్. నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బాణసంచా పుష్పగుచ్చం దుశాలవతో సత్కరించారు. పి.యన్.నాగరాజు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి వి.కోట మేజర్ గ్రామపంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి తెలియజేశారు.వి.కోట మేజర్ గ్రామపంచాయతీలో ఇంకా కొన్ని అభివృద్ధి పనులు చేయుటకు సహాయ సహకారాలు కావాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పి.యన్.యన్ యువ సైన్యం పాల్గొన్నారు.

## నా వాటా ఇప్పించండి అంటూ మహిళ వేడుకోలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మా తాతల తరం నుండి వస్తున్నటువంటి భూమిలో నాకు భాగం ఇవ్వకుండా మాతండ్రి,అన్నలు అసైన్ మెంట్ భూమి ఇంకొక్కరికి అమ్మడం జరిగిందని,అందులో నాకు కూడా వాటా ఉందని చంద్రమ్మ అన్నారు.వివరాలు ఇలా ఉన్నాయి.బైరెడ్లిపల్లి మండలం పెద్దచల్లారిగుంటకు చెందిన రామకృష్ణారెడ్డి కి తన ప్రిత్రార్జితంగా వచ్చిన ధరఖాస్తు భూమిని,తన ఇద్దరి పిల్లలకు సరిభాగం పెట్టకుండా ఇతరవ్యక్తులకు అమ్మివేశాడని,నేను ఆస్తిలో భాగము కొరకు అడిగితే నా పైత తన తండ్రి రామకృష్ణారెడ్డి ,తన సోదరుడు నాగరాజ రెడ్డి కలసి అసైన్ మెంటు భూమిని అమ్మేశారని తనకు న్యాయం చేయాలని చౌడేపల్లిలో గల న్యాయ సేవా ప్రజా పరిరక్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉత్తరాది హరిప్రసాద్‌ను కలసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఉత్తరాది హరిప్రసాద్ మాట్లాడుతూ గౌరవ సుప్రింకోర్టు 2020 ఆగష్టు 24 వ తేదిన వనితా శర్మా మరియు రాకేష్ శర్మా అనే అన్నాచెల్లెల సివిల్ తగాదాలో ఇచ్చిన తీర్పు ప్రకారం ఆడబిడ్డ పుట్టుకతోనే తన తల్లిదండ్రుల ఆస్తిలో వాట్కా ఉంటుంది కాబట్టి రామకృష్ణారెడ్డి ఇప్పటికైనా తన తప్పు తెలుసుకొని తన కూతురికి తన ఆస్తిలో వాటా ఇస్తే బాగుంటుందని లేని పక్షం లో ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కరించుకుంటామని,అక్కడా పరిష్కారం కాకపోతే కోర్టుద్వారా ఐనా భాగపరిష్కారం చేసుకుంటామని ఆయన అన్నారు.



## విజయవంతంగా డీబిటి-ఈ-యువ అవగాహన సదస్సు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డీబిటి, కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటుచేసిన ఉమెన్ బయోటెక్ ఇంకుబేషన సెంటర్, వర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘం, డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటక్నాలజీ, డిపార్ట్మంట్ ఆఫ్ బయోసైన్స్ అండ్ సెరికల్చర్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన డీబిటి–ఈ–యువ వర్చువల్‌గా అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మహిళా వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రో.భారతి అధ్యక్షతన జరిగింది. ఆమె మాట్లాడుతూ అరుదుగా లభించే ఈ – యువ లాంటి అవకాశాన్ని పూర్వ విద్యార్థులు, ఉమెన్ బయోటెక్ ఇంక్యూబెషన్ ఫేసిలిటి ద్వార అందిపుచ్చుకొని, వారి వినూత్న ఆలోచనలను ఆవిష్కరణ దిశగా తదుపరి వ్యాపార రంగంలో అడుగిడడానికి కృషి చేయాలన్నారు. స్వయం ప్రతిపత్తి ఆత్మవిశ్వాసం పొందగలరని విసి సందేశం ఇచ్చారు. రిజిస్ట్రార్ ప్రో.రజని పూర్వ విద్యార్థులు వర్సిటీలోని అభివృద్ధి పథకాలను వినియోగించుకోవాలని, అంతరాయం కలిగినవారి వృత్తిపరజీవనాన్ని తిరిగి క్రమబద్దించుకోవాలని సూచించారు. పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షురాలు, మాజీ రిజిస్ట్రార్, ప్రో.మమత, అందరూ ఉద్యోగస్తులుగా కాక ఉద్యోగ దాతలుగా ఎదగాలని చెప్పారు. బయోటెక్ ఇంక్యూబేషన్ ఫెసిలిటీ, సీఈఓ డా. కళారాణి ప్రెజెంటేషన్ ద్వార డిబిటీ అందిస్తున్న ఈ–యువ ప్రోగ్రామ్‌లోని ఆర్థికసౌలభ్యం గురించి పథకం వినియోగించుకోవడంలో ఉమెన్ బయోటెక్ ఇంక్యూబేషన్ ఫెసిలిటీ అందించే తోడ్పాటును గురించి వివరించారు. దేశంలో గల 10 ఈ–యువ సెంటర్ ల ద్వార ప్రాజెక్టు సమర్పించడంలో తమ వంతు మార్గదర్శకత్వం అందిస్తాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రెటరీ ప్రొ. జ్యోతి, ప్రాజెక్ట్ ఇన్వెస్టిగేటర్ ప్రో. విద్యావతి, బయోటెక్నలజీ విభాగాధిపతి ప్రో.జోష్న, ప్రొఫెసర్లు, ఉష, కిషోరి, జాన్ సుష్మ, రీసెర్చ్ అసిస్టెంట్స్ డా.మాధవి, డా.హారిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధులే వలంటీర్లు

### - సోమల జెట్పీటీసీ కుసుమా మోహన్

**సోమల, మేజర్‌న్యూస్:** ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వాలంటీర్లు వారధులు అని సోమల జెట్పీటీసీ కుసుమా మోహన్ తెలిపారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీలు దోపిడీ చేస్తే వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సచివాలయ,వలంటీర్ల వ్యవస్థతో ప్రజల వద్దకే సుపరిపాలన తీసుకోచ్చారని స్పష్టం చేశారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వెనుకగల కమ్యూనిటీ భవనంలో ఎంపీపీ ఈశ్వరయ్య, ఎంపీడీఓ వరప్రసాద్ ఆధ్వర్యంలో వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు వైఎస్సార్ సీపీకి అవకాశం ఇస్తే సంక్షేమం, అభివృద్ధి చేస్తామని మాట ఇచ్చామని గుర్తు చేశారు. చెప్పినట్లుగానే వైఎస్ జగనన్న నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ విప్లవాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.2.55 లక్షల కోట్లను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామని, ఎక్కడా అవినీతికి ఆస్కారం ఇవ్వలేదని చెప్పారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసిన ఘనత వాలంటీర్లకే దక్కుతుందన్నారు. పేదలకు మంచి జరగాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని కోరారు.



**నమ్మకానికి ప్రతినిధులుగా వలంటీర్లు....**

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులే కాకుండా ఈ ప్రభుత్వానికి గొంతుక, సైనిక వాలంటీర్లు అని మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణా నాగేశ్వరరావు కొనియాడారు. పేదలకు మంచి జరగాలన్న ఏకైక లక్ష్యంగా నిస్వార్థంగా సేవలు చేస్తున్నారని, అందుకే దేశమంతా మన వలంటీర్ వ్యవస్థను మెచ్చుకుంటోందన్నారు. కరోనా వచ్చినా, వరదలు వచ్చినా ప్రాణాలు సైతం లెక్క చేకుండా పని చేసిన ఘనత వాలంటీర్లదని అన్నారు. కోవిడ్ సమయంలో కుటుంబ సభ్యులే దూరంగా జరి గితే వలంటీర్లు ఎన్నో కుటుంబాలకు తోడుగా నిలిచారని గుర్తు చేస్తూ అభినందనలు తెలియజేశారు. వలంటీర్లను నమ్మకానికి ప్రతినిధు లుగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని అన్నారు.

**సేవ చేస్తున్న వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలా....**

ప్రజలకు సేవలు అందిస్తున్న వాలంటీర్లపై టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వాఖ్యలు విజ్ఞానానికి నిదర్శనం అని వైస్ ఎంపీపీ ప్రభాకర తెలిపారు. చంద్రబాబు వలంటీర్లు మూటలు మోసేవాళ్లని, మగవాళ్లు ఇంట్లో లేని సమయంలో తలుపులు తడుతున్నారంటూ సిగ్గులేకుండా మాట్లాడారని గుర్తు చేశారు. అలాంటి నాయకులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి పీఏ మురళీ కృష్ణా రెడ్డి,ఈఓపీఆర్డీ లక్ష్మీదేవి,వైస్ ఎంపీపీ -2 సయ్యద్ బాషా,వైఎస్సార్ సీపీ నేత బెంగళూరు సాంబయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆర్.అండ్.బి రోడ్డు, కాలువ పోరుంబోకు స్థలాలు విచ్చల విడి కబ్జాలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విచ్చల విడిగా వైసీపీ పార్టీ అనుచరులు శ్రీకాళహస్తి పట్టణంలో ప్రభుత్వ భూములు, ఆర్.అండ్.బి రోడ్డు, కాలువ పరుంబోకు స్థలాలు, పేదల భూములు కబ్జాలు చేస్తున్నారని స్థానిక ప్రజలు జనసేన పార్టీ దృష్టికి తేవడంతో, నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా శనివారం శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ కాలనీలో పర్యటించి, కబ్జాలు జరిగిన స్థలాలను పరిశీలించారు. శ్రీకాళహస్తి నుండి పిచ్చాటూరుకి వెళ్ళే రోడ్డు పైన రాజీవ్ నగర్ కాలనీ నందు ఆర్.అండ్.బి రోడ్డు , కాలువ పరుంబోకు స్థలాలు ఎమ్మెల్యే అండతో పట్టపగలే కబ్జాలు చేసి కాంప్లెక్సు లు కట్టి లక్షలకు అమ్మేస్తున్నారని అక్కడ ఉన్న ప్రజలు వినుత దృష్టికి తెచ్చారు. కబ్జా చేసిన స్థలంలో మద్యం షాపు నడపడం చూస్తే ఎంత గుడ్డిగా ప్రభుత్వ అధికారులు ఈ కబ్జాలను ప్రోస్తతాహిస్తున్నరో తెలుస్తుంది. ఈ సందర్భంగా వినుత మాట్లాడుతూ రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో కబ్జాలకు గురైన ప్రతి సెంటు స్థలాన్ని వెనక్కి తీసుకుంటామని తెలిపారు. విచ్చల విడి కబ్జాలు చేసిన ప్రతి ఒక్కరినీ కోర్టు బోను ఎక్కిస్తామని తెలిపారు. కబ్జా స్థలాలను కొనుగోలు చేసి నష్ట పోయిన బాధితులకు న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, తొట్టంబేడు మండల అధ్యక్షులు పేట చంద్ర శేఖర్, నాయకులు రవి కుమార్ రెడ్డి , రాజ్య లక్ష్మి, పేట చిరంజీవి, నక్కా ప్రసాద్, శారద, గురవయ్య, ఉదయ్, హేమంత్ గౌడ్, దినేష్, జనసైనికులు బబ్లూ, తదితరులు పాల్గొన్నారు.

### తిరుపతి బహిరంగ సభకు అనుమతి ఇవ్వండి!

**తిరుపతిఅర్బన్, మేజర్‌న్యూస్:** కేంద్ర మాజీ మంత్రి డాక్టర్. చింతామోహన్ ఆధ్వర్యంలో మార్చ్ 1వ తేదీన జరిగే తిరుపతి బహిరంగ సభకు ఏపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిల,తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్యం టాగూర్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ నుండికాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. బహిరంగసభ అనుమతికి తిరుపతి కాంగ్రెస్ అధ్యక్షులు యార్లపల్లి గోపి ఆధ్వర్యంలో తుడా ఇ.సి వెంకటనా రాయణ, తిరుపతి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అమరయ్యలను కలిసి వినతిపత్రం ఇచ్చారు. బహిరంగ సభ కొరకు యార్లపల్లి గోపి ఆధ్వర్యంలో ఇందిరా మైదానం, నెహ్రూ మున్సిపల్ స్కూల్ మైదానం పరిశీలించారు. కార్యక్రమంలో తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షులు యార్లపల్లి గోపి, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు రవి, తిరుపతి నగర ఉపాధ్యక్షులు సమీవుల్లా, మున్వేర్, నగర ప్రధాన కార్యదర్శులు రమేష్ రెడ్డి, మహేష్ రాయల్,తిరుపతి నగర కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

# గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా డాక్టర్ థామస్

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం అన్నూరు పంచాయతీ అల్లగుంట గ్రామానికి చెందిన డాక్టర్ థామస్ తెలుగుదేశం పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించ డంతో ఆ గ్రామంలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.



అభ్యర్థి యొక్క బయోడేటా..
డాక్టర్ వి ఎం థామస్(టీడీపి)
తండ్రి: పేరు.. జ్ఞాన ప్రకాష్
తల్లి: పేరు.. రాణి
పుట్టిన తేదీ:28-6-1974
స్వగ్రామం : చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం అల్లగుంట గ్రామం
విద్యార్హతలు : ఎమ్మెస్సీ పిహెచ్డి
సామాజిక వర్గం: ఎస్సీ.
భార్య పేరు.. శాంతిరెడ్డి
కులాంతర వివాహం...
సంతానం: ఇద్దరు కుమారులు

విఎం థామస్ తిరుపతి ఎస్వి యూనివర్సిటీలో చదువుకొని తమిళనాడు రాష్ట్రం చెన్నైలో టెస్ట్ ట్యూబ్ బేబీ హాస్పిటల్ ఏర్పాటు చేశారు అలాగే కలకత్తా దుబాయ్ ఇతర దేశాల్లో టెస్ట్ ట్యూబ్ బేబీ హాస్పిటల్స్ ఉన్నాయి ఇతను ఇండియా ఇతర దేశాల్లో పిల్లలు లేని వారికి సుమారు 70000 మంది టెస్ట్ ట్యూబ్ బేబీ ద్వారా పిల్లలు పుట్టించారు..రాజకీయ ప్రవేశం..2023 సంవత్సరంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి అభ్యర్థిగా డాక్టర్ థామస్ ను నియమించారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్... ఆరు మండలాల్లో మీ ఇంటికి మీ తామస్ కార్యక్రమంలో ప్రతి ఇంట్లో మహిళలు మంగళహారతులతో పువ్వుల వర్షంతో థామస్ గెలుపుకు నాంది..పలుకుతున్నారు.

# ముఖ్య మంత్రి పర్యటనకు పటిష్ట భద్రత

## - ఎన్నికల విధులకు సిద్ధం కండి
## - జిల్లా ఎస్పీ పి.జాషువా



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఈ నెల 26వ తేదీన చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో జరగబోవు ముఖ్యమంత్రి పర్యటన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగబోవు ఎన్నికలకు సంబంధించి జిల్లా అధికారులతో శనివారం జిల్లా ఎస్పీ చిత్తూరు పట్టణములోని పోలీస్ గెస్ట్ హౌస్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫిబ్రవరి 26వ తేదీన చిత్తూరు జిల్లా కుప్పంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి పర్యటించ నున్నారు. రామకుప్పం మండలంలోని హంద్రీనీవా కాలువ ద్వారా కుప్పంకు నీటిని విడుదల చేయనున్నారు. అనంతరం గుండిశెట్టిపల్లి దగ్గర బహిరంగ సభలో పాల్గొని సి.ఎం. ప్రసంగించనున్నారు. ఈ పర్యటనలో బాగంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, లా అండ్ ఆర్డర్ ను నియంత్రిస్తూ పర్యటన సజావుగా సాగేల చూడాలని అందుకుగాను కట్టు దిట్టమైన భద్రతాపరమైన చర్యలు చేపట్టాలని అధి కారులను ఆదేశించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో జరగ బోవు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల వేళ సరిహద్దు ప్రాంతా లలో గట్టి నిఘా ఏర్పాటు చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టుట, అక్రమ మద్యం రవాణాను అరికట్టి అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో నిఘా తో పాటు వాహనాల తనికిలు, ఎక్సైజ్ డిపార్టుమెంటు వారితో కలసి ఐడి అరాక్ కట్టడికి దాడులు చేయువిదంగా ఎన్నికలను ప్రశాంత వాతావరణం లో జరిగేటట్లు తీసుకోవలసిన చర్యల గురించి తెలిపారు. ఎన్నికల సం దర్భంలో పోలీసు స్టేషన్‌ల పరిధిలో తీసుకోవలసిన చర్యలు జాగ్రత్తల గురించి వివరించారు. అంతరాష్ట్ర సరిహద్దులలో జిల్లాల వివిధ ప్రాంతాల్లో ఉన్న చెక్ పోస్టులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలి. జిల్లాలో నాటు సారా తయారీ, విక్రయించే వారి పై ప్రత్యేక నిఘా ఉంచాలి. యన్‌డిపిఎల్, డిపిఎల్‌పై ఉక్కుపాదం మోపాలని, పై కేసుల్లో అరెస్టు కాని నిందితులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. కేసుల ఛేదింపు పెరగాలన్నారు. పాత నేరస్తులు మళ్లీ నేరాలకు ఒడిగడితే కేసులతో పాటు వారిని బౌండోవర్లు చేయించాలని తెలియజేసారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆరిఫుల్లా, అడిషనల్ ఎస్పీ ఏ.ఆర్ జి.నాగేశ్వరరావు, ఎస్.బి. డి.ఎస్పీ ఎన్.సుధాకర్ రెడ్డి, డి.ఎస్పీ లు, జిల్లా లోని డి.ఎస్పీలు ఇన్స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

# రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

## - రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రవి నాయుడు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్రం బాగుపడాలంటే రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్య దర్శి రవి నాయుడు పిలుపునిచ్చారు శనివారం తిరుపతిలోని పలు కళాశాలలో ఆయన పర్య టించి మై ఫస్ట్ ఒడ్ ఫర్ సిబిఎన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవి నా యుడు మాట్లాడుతూ చంద్రబాబు పరిపాలన ఎప్పుడు యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంగానే పరిపాలిస్తారని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి విద్యార్థి ఓటును నమోదు చేసుకొని సుపరిపాలనకు నాంది పలకాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఇప్పటివరకు కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసారు. విద్యార్థులు , యువత, రాష్ట్రంలో ఎవరైనా ఓటు నమోదు చేసుకోకుంటే నమోదు చేయించుకోవాలని తెలి యజేసారు. చంద్రబాబు గారితోనే ఈ రాష్ట్ర భవిష్యత్ బాగుపడుతుందని తెలియజేశారు. ఈ దేశ పౌరుడిగా మిమ్మల్ని గుర్తించేది ఓటు హక్కు మాత్రమేనని, ఆ ఓటు ఉంటేనే మీరు భారత దేశ పౌరుడుగా గుర్తించబడుతారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే యువకులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా మెండుగా ఉంటాయన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ఉన్నపుడు అనంతపురంకి కియా పరిశ్రమ రావడం వళ్ళ భూమి విలువ పెరగడంతో పాటు ఉద్యోగఅవకాశాలు వచ్చాయన్నారు. ఓటు వినియోగించకపోతే భౌతికంగా బ్రతికుంటా రేగాని ప్రభుత్వ పరంగ మనం చనిపోయినట్టు లెక్క ఓటు హక్కు అనేది అంత విలువైనదనీ తెలియజేశారు. తెలుగుదేశం జనసేన ఉమ్మడి కూటమి లో భాగంగా గెలిచాక 20 లక్షల ఉద్యోగాలు రూపకల్పనకు సిద్ధం చేసారని అన్నారు. అలాగే యువగళం నిది క్రింద ఉద్యోగం వచ్చే వరకు నెలకు 3000 రూపాయలు ఇచ్చే దానికి నారా లోకేష్ నిర్ణయం తీసుకున్నారని, ఇలాంటి ఎన్నో అభిరుద్ధి , సంక్షేమ పథకాల రూపకల్పన చేసారని అన్నారు. ప్రతి ఒక్క ఓటరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి మన నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత మనందరి పైన ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి వేయించా లని తెలియజేశారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రం సర్వనాశనం అయిందని భవిష్యత్తులో ఇలా జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత యువతీ యువకులుగా మనపై ఉం దని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు, పెరుమాళ్, మధుబాబు, తోటవాసు, కరణం సందీప్, శ్రీరాం బాబి, మునుస్వామి పాల్గొన్నారు.



# టీటీడీ గోశాలకు సాహివాల్ జాతికి చెందిన 25 ఆవుల దానం

## - టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి

**- ఈవో ఏవీ ధర్మారెడ్డికి స్వాధీనం చేసిన దర్శి ఎమ్మెల్యే వేణుగోపాల్, కుటుంబ సభ్యులు**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** సాహివాల్ జాతికి చెందిన 25 ఆవులను దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ టీటీడీకి దానం చేశారు. ఈ మేరకు శ్రీవేంకటేశ్వర గో సంరక్షణశాలలో శుక్రవారం సాయంత్రం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి, ఈవో ఏవీ ధర్మారెడ్డి ద్వారా గోవు లను స్వాధీనం చేశారు. అంతకు మునుపు అర్చ కులు గోపూజ నిర్వహిం చారు. ఆవులకు భూమన కరుణా కరరెడ్డి, ఏవీ ధర్మా రెడ్డి దాణా తినిపించారు. శ్రీవా రి ఆలయంతో పాటు అను సంధ ఆలయాల్లో నిర్దేశిత కైంకర్యాల కోసం గోవు లను టీటీడీ సంరక్షిస్తున్న విషయం తెలిసిందే.





# సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న తన వీడియో పై స్పందించిన రమణ దీక్షితులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఆ వీడియోలోని మాటలు నవి కావు సభ్యత సంస్కారం ఉన్న వ్యక్తిని. నేను ఆ విధంగా ఏ రోజు శ్రీవారి ఆలయం గురించి టిటిడి అధికారుల గురించి మాట్లాడలేదు. ఉద్దేశపూర్వకం గా ఎవరో నా వాయిస్ ను మార్ఫింగ్ చేశారు. నేను అనని మాటలు గురించి అన్నట్టు అనుకుంటే నేనేమి చేయలేను అని రమణ దీక్షితులు తెలిపారు.

# స్వర్ణముఖి నదికి పుష్కర ఘాట్లు ఏర్పాటు

**- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి,**
**దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూర్ తారక్ శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మాఘ పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీకాళ హస్తి సువర్ణముఖి నది ఒడ్డున త్రిశూల స్నాన మహోత్సవం శాస్త్రయు క్తంగా చేపట్టారు. మాఘ పౌర్ణమి నాడు సువర్ణముఖి నదికి పుష్కరం వస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయి. ఈ సందర్భంగా శనివారం మాఘ పౌర్ణమి పురస్కరించుకొని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో అలంకారం మండపంలో స్వామి అమ్మవార్లు, గణపతి, సుబ్రహ్మణ్యం స్వామి, చండీ కేశవులు,త్రిశూలంకు విశేష అలంకారాలు చేసి ప్రత్యేక పూజలు జరిపి మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా తీసుకువ చ్చారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం సమీపంలోని సువర్ణముఖి నది ఒడ్డున పంచమూర్తుల ఉత్సవార్లును కొలువు తీర్చి ఆలయ అర్చ కులు వేద పండితుల ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు జరిపా రు. అనంతరం సద్యోముక్తి వ్రత పూజలు జరిపారు. ఆలయ వేద పం డితులు సద్యోముక్తి వ్రత దీక్ష విశిష్టతను భక్తులకు వివరించారు. అనం తరం భక్తుల శివనామ స్మరణల నడుమ త్రిశూలాన్ని అర్చకులు తీసు కుని వెళ్లి సువర్ణముఖి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు, ఆలయ ఈవో నాగేశ్వరరావు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు





పుణ్య స్నానాలు ఆచరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం స్నానా చార్యులు స్వామినాథుని గురుకుల్, పరశురాం గురుకుల్, దేవస్థానం ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, దేవ స్థానం పాలకమండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్, కొండూరు సునీ త, రమాప్రభ, లక్ష్మి ప్రత్యేక ఆహ్వాన సభ్యులు జూలకంటి సుబ్బారావు, చింతామణి పాండు, శ్రీదేవి, శోభ గౌడ్, దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూకరత్నమ్మ, ఏఈఓ ధనపాల్, టెంపుల్ సూపర్డెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, సుదర్శన్ నాయుడు, సుబ్రహ్మణ్యం, దేవస్థాన సిబ్బంది, చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి, నాగయ్య, రాజా, నాగరాజు, అభిషేక గురుకుల్ స్థానం సురేష్ గురుకుల్, ఒక కథ అర్చ కులు దక్షిణామూర్తి వెద పండితులు అర్ధగిరి, శ్రీనివాసులు శర్మ, పరి చారకులు గోవింద్ శర్మ, రాకేష్ శర్మ, శివ మరియు దేవస్థాన అధికా రులు, హెూంగార్డ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## జీతాల కోసం ఎన్‌టిఆర్ విగ్రహానికి వినతి పత్రం

- కొనసాగుతున్న ద్రావిడ ఉద్యోగుల నిరసనలు



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** ద్రావిడ విశ్వవిద్యాలయంలో 254 మంది తాత్కాలిక బోధనేతర ఉద్యోగుల 7 నెలల జీతాల కోసం చేస్తున్న నిరసన శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా వర్సిటీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి. జీతలా కోసం అయన విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. తమకు 7 నెలలుగా జీతాలు అందించకుండా అధికారులు మొండి వైఖరి వహిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. కనీసం విధులకి హాజరైయందుకు సైతం బస్సులకు ఛార్జిలకు లేకుండా అవస్థలు పడుతూ విధులు నిర్వహించడం జరిగిందన్నారు. యూనివర్సిటీ ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తి అయినా తమ బ్రతుకులు మాత్రం ఏక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. కనీసం తమకు నమమాత్రపు జీతాలను సైతం ఇవ్వకుండా కుటుంబ జీవనం కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తమకు రావాల్సిన 7 నెలల జీతాలు వెంటనే అందించాలని లేకుంటే తాము ఎంతటి కైనా తెగిస్తామని హెచ్చరించారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మంగళ వారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి డి నాగార్జున్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జేకే మహేశ్వరి, సినీ సంగీత దర్శకుడు రవి బస్రూర్, శ్రీలంక డిప్యూటీ ఐ కమిషనర్ వెంకటేశ్వరణ్ పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.





## లక్షకుంకుమార్చన ను విజయవంతం చేయండి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** అమ్మలు గన్న అమ్మ,కోర్కెలు తీర్చే కల్పవళ్ళి,పిలిస్తే పలికే మాతగా పేరొందిన బోయకొండ గంగమ్మ దేవస్థానంలో ఈ నెల 28 నుండి మార్చి ఒకటి వరకు జరిగే లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ నాగరాజ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమానికి సంబందించిన ఆహ్వాన పత్రికలను పుంగనూరులో అధికారులకు,నాయకులకు శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎం.పి.పి.భాస్కర్ రెడ్డి, మండలంలోని యం.పి.టి.సిలు,సర్పంచులు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మ ఆలయంలో ప్రత్యేక మాఘ మాస పూజలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో శనివారం మాఘ మాసం పౌర్ణమి సందర్భంగా చండీహోమం నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి అభిషేకాలను నిర్వహించి, అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గంగిరెడ్డి, చైర్మన్ నాగరాజ రెడ్డి, కార్య నిర్వాహణాధికారి చంద్రమౌళి, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మదరాసకు భూమి పంపిణీ

- పలమనేరు శాసనసభ్యులు యన్. వెంకటే గౌడ



వి.కోట, మేజర్‌న్యూస్: వి.కోట మండలము మధురం దొడ్డి గ్రామపంచాయతీ లో ముస్లిం అధికంగా ఉండడంతో ఆ గ్రామ పెద్దలు పలమనేరు శాసనసభ్యులు యన్. వెంకటేష్ గౌడకు మసీదుకు మరియు మద్రాస ఈ రజియా ఫాతిమా నిస్వాన్ చారిటబుల్ ట్రస్ట్ కు ఎమ్మెల్యే 7000 వేల అడుగులు భూమి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యేకు గ్రామస్తులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు సేటు, పెద్దలు పాల్గొన్నారు.

## రాజనాల బండ ప్రసన్న ఆంజనేయస్వామికి విశేష పూజలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల పండుగ ప్రసన్న ఆంజనేయస్వామి భక్తుల నుంచి విశేష పూజలు అందుకున్నాడు శనివారం వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో రాజనాల బండ భక్త జనసంద్రమైంది పలువురు కక్షిదారులు అనుమానితులు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు లక్ష్మీనరసింహస్వామి చౌడేపల్లి కమలాంజనేయస్వామిలో భక్తుల నుంచి పూజలు అందుకున్నారు టిటిడి టెంపుల్ ఇన్ స్పెక్టర్ భాను ప్రకాష్ ప్రధానార్చకులు కృష్ణమూర్తి ,సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## వి.కోట మండలంలో రూ.3 కోట్లుతో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలో పలు అభివృద్ధి చెందిన పలు ప్రారంభస్వామికి విచ్చేసిన పలమనేరు శాసనసభ్యులు వెంకట గౌడ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు 99 శాతం పథకాలు ప్రవేశపెట్టి జనాలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ముఖ్యమంత్రి ఈ దేశంలో ఎవరైనా ఉన్నారంటే వై.యస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. చిత్తూరు జిల్లా పెద్దదిక్కు అయినా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పార్లమెంటరీ ప్యానెల్ స్పీకర్ రాజంపేట యం.పి మిధున్ రెడ్డి సహాయ సహకారాలతో పలమనేరు నియోజకవర్గం వి.కోట మండలంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధికి గ్రామ సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు విలేజ్ క్లినిక్లు, సిమెంట్ రోడ్లు, ఇలా చెప్పుకొని వెళ్తే వి.కోట మండలంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందింది ఈ యొక్క అభివృద్ధి మా యొక్క గెలుపుకు పునాదులని అన్నారు.వి.కోట మండల పరిదిలోని పెద్దబరినేపల్లి గ్రామ పంచాయతీలో 40 లక్షల నిదులతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయ భవనాన్ని మరియు యస్. బండపల్లి గ్రామ నందు15 లక్షల గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో పూర్తి కాబడిన సిసి రోడ్డును ప్రారంభించడం జరిగింది.ముదరందొడ్డి గ్రామ పంచాయతీలోని నడిపేపల్లి నందు వై.యస్.ఆర్ కాలనీ ప్రారంభోత్సవం, నడిపేపల్లి నందు మసీదు నిర్మాణానికి కావలసిన స్థలానికి సంబంధించిన పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. ముదరందొడ్డి నందు 25 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయ భవనాన్ని మరియు 21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాన్ని మరియు 5 లక్షల గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో పూర్తి కాబడిన సిసి రోడ్డును మరియు 30 లక్షలతో నిర్మించిన డి.సిసి షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించడం జరిగింది. అలాగే నడమంత్రం నందు10 లక్షల గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో పూర్తి కాబడిన రోడ్డును ప్రారంభించడం జరిగింది. ముదరందొడ్డి గ్రామ పంచాయతీలోని మద్దిమాకులపల్లి గ్రామం నందు 20.80 లక్షలతో నిర్మించిన వై.యస్.ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని, 21.80 లక్షలతో



నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాన్ని మరియు ఏడుచుట్లకోట గ్రామం నందు 12 లక్షలు గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో పూర్తి కాబడిన సి సి రోడ్డును ప్రారంభించడం జరిగింది.అలాగే సుద్దల కుప్పం గ్రామం నందు 20.80 లక్షలతో నిర్మించిన వై.యస్ ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని మరియు 21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాన్ని మరియు40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించడం జరిగింది..కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ప్రజలకు అండగా నిలిచాం. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పలమనేరు నియోజకవర్గంని అభివృద్ధి చేస్తున్నాం. ప్రధాన రహదారులే కాదు, అంతర్గత రోడ్లు, డ్రైనేజ్ నిర్మా ణం పనులు పెద్ద ఎత్తున చేపట్టాం. గత టీడీపీ ప్రభుత్వంలో మాటలకే పరిమితం. నేడు చేతల్లో చూపిస్తున్నాం. రానున్న ఎన్నికల్లో మరోమారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం. ఈ కార్య క్రమంలో యం.పి.పి యువరాజ్, రాష్ట్ర కార్యదర్శి పి.యన్ నాగరాజు, మండల కన్వీనర్ బాలగురునాథ్, వైస్.యం.పి.పి తమీమ్,లక్ష్మణ్ రెడ్డి పలమనేరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ఉదయ్,యన్.వి.జి టీం సభ్యులు, మండల,పంచాయతీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధికారులు పాల్గొనడం జరిగింది.

## జయహెూ బిసి సభను విజయవంతం చేయండి

- తెలుగుదేశం నేత రెడ్డివారి గురువారెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం బీసీ నాయకుల ఆధ్వర్యంలో ఈనెల 27వ తారీఖున సాయంత్రం పార్లమెంటు స్థాయి జయహెూ బీసీ కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గత నెల జయహెూ బిసి కార్యక్రమాన్ని ప్రారంభించి మండలాల వారీగా బీసీ నాయకులు ప్రజలతో కలిసి సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావడం జరిగింది, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పాదయాత్రలో ఒక్క అవకాశం అడిగి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి బీసీ వర్గాలపై చేస్తున్నటువంటి అరాచక పాలన అటవీక పాలన అన్నారు అదే విధంగా బీసీ వర్గాలకు పెద్దపీట వేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి స్థానిక సంస్థల రిజర్వేషన్ను 34 శాతం చంద్రబాబు నాయుడు రామారావు ఇచ్చి బీసీ వర్గాలను రాజకీయంగా ప్రోత్సహిస్తే ఈ బీసీ వ్యతిరేక పాలన తీసుకొచ్చినటువంటి జగన్మోహన్ రెడ్డి 10 శాతం రిజర్వేషన్ను తగ్గించి 16,800 రాజకీయ పదవులను దూరం చేయడము బీసీ వర్గాలను దగా చేయడం కాదా అని సూటిగా ప్రశ్నిస్తున్నాం శీకాళహస్తి రూరల్ మండల పార్టీ ప్రెసిడెంట్ కామేష్ యాదవ్ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు దొరై రాజు రెడ్డి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ కార్యదర్శి ఎమ్మెస్ రెడ్డి శ్రీకాళహస్తి ఏర్పేడు మండల బీసి సెల్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి మునయ్య పార్లమెంట్ యువత అధికార ప్రతి రాఘవులు యాదవ్ సీనియర్ నాయకులు యూనిట్ ఇంచార్జ్ బత్తయ్య యాదవ్ పార్టీ నాయకులు సోమశేఖర్ మురళి రమణ మణియాదవ్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాల స్థలం కబ్జా

- అడ్డుకున్న సిబ్బంది పై దౌర్జన్యం
- సర్వేయర్ మాటలు సైతం భేఖాతర్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలోని ప్రభుత్వ కళాశాల స్థలాన్ని అక్కడి కొంతమంది స్థానికులు కబ్జాకు పాల్పడుతున్నారు. శనివారం ఏకంగా నాలుగు కొయ్యలు నాటి ఆ స్థలం తమదంటూ బైటాయించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూసా ప్రతిపాదనతో కొత్త పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కళాశాలలో విద్యార్థులకు నూతన భవనాలు, గతంలో శిథిలావస్థకు చేరుకున్న విద్యార్థుల విసర్జన శాలలు ప్రదేశంలో నూతన మూత్ర విసర్జన శాలలు నిర్మాణాలు చేపడుతున్నారు. అయితే కళాశాల ప్రక్కనే కొంతమంది శనివారం కళాశాల స్థలంలో కొయ్యలు నాటి తమదంటూ అక్కడ బైటాయించారు. అయితే సమాచారం అందుకున్న ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది కళాశాల స్థలమని వారికి నచ్చజెప్పడానికి ప్రయత్నించగా, వారు కళాశాల సిబ్బందిపై దౌర్జన్యానికి పూనుకున్నారు. దీంతో ప్రిన్సిపాల్ రెవెన్యూ అధికారులు చెప్పగా, అక్కడ నుంచి సర్వేయర్ వచ్చి, స్థలాన్ని కొలతలు





వేసి, సదరు స్థలం కళాశాలదేనని తేల్చి చెప్పారు. కళాశాల స్థలంలో ఇలా కబ్జాలు చేయరాదని, అడ్డుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని వారికి చెప్పారు. అలాగే వారికి ఎలాంటి సమస్య ఉన్న రెవెన్యూ అధికారులకు విన్నవించాలని కోరారు. ఇంత సర్వేయర్ అధికారకంగా చెప్పిన మాటలు పట్టించుకోకుండా అక్కడే తిష్టవేసినారు. దీంతో కళాశాల ప్రిన్సిపాల్ పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. గతంలో కూడా కళాశాల ఆవరణంలో ఉన్న చెట్లును కొట్టేయడంతో ప్రిన్సిపాల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఇకపై ఇలాంటి పొరపాట్లు చేయమని విన్నవించుకోవడంతో కేసు ఉపసంహరించుకున్నట్లు ఆయన తెలిపారు.



## సేవాగుణం, నాయకత్వ లక్షణం కలగలిపితే “పవనిజం”

**- టెన్త్ విద్యార్థులకు పరీక్షల కిట్లను పంపిణీ చేసిన**

**జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పవనిజం అంటే సేవాగుణం, నాయకత్వ లక్షణం కలిగి ఉండటమే పవనిజంఅని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. శనివారం జనసేన కార్యాలయంలో బెంగుళూరు పవన్ కళ్యాణ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు కిట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ సామాజిక సేవ చేయాలన్న పవన్ కళ్యాణ్ ఆలోచనలు పుణికి పుచ్చుకొని యువత ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. సేవతో పాటు నాయకత్వ లక్షణాలు కూడా యువతకు చాలా అవసరం అన్నారు. సమాజ ప్రక్షాళన కోసం పవన్ కళ్యాణ్ నటించిన ఎన్నో సినిమాలను కోట్లాది మంది యువత ఎలా ఆదరించిందో... రాజకీయ ప్రక్షాళన కోసం ఆయన చేస్తున్న పోరాటానికి యువత అంతా ఆయనతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ అంటేనే ధైర్యం అని.. యువత ఆ ధైర్యాన్ని పుణికి పుచ్చుకొని నాయకత్వ లక్షణాలను అలవరుచుకోవాలన్నారు. బెంగుళూరు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అవినాష్ రాయల్ మాట్లాడుతూ అన్ని పార్టీలు ఓటర్లకు ప్రలోభాలు పంపిణీ చేసి రాజకీయం చేస్తుంటే... పవన్ కళ్యాణ్ అభిమానులైన తాము మాత్రం టెన్త్ విద్యార్థులకు పరీక్షల కిట్ లను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ను బెంగళూరు పవన్ కళ్యాణ్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి ఆనంద్, బాటసారి, నగర కమిటీ లక్ష్మి, కిరణ్ కుమార్, రవి, హేమంత్, కిరణ్ పురుషోత్తం, పురుషోత్తం రాయల్, సాయి, నవీన్, మనోజ్, బెంగళూరు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ అవినాష్, అవినాష్ వంక అధ్యక్షుడు, అవినాష్ రాయల్, వైస్ ప్రెసిడెంట్, సాయి వినయ్, సెక్రటరీ, నరసింహ, సంయుక్త కార్యదర్శి యాసిన్, కోశాధికారి, ఫైజాన్, షేక్ ఫిజల్, అనంత కళ్యాణ్, జ్యోతిష్, శివుడు, నవీన్, అన్వేష్, లోకేష్ పాల్గొన్నారు.

## వడ్డెర్లకు అండగా ఉంటాను

**- ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వడ్డెర కుల పెద్ద వొబ్బన విగ్రహ ప్రతిష్టించి, కమ్యూనిటీ భవన నిర్మాణాన్ని చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటానని, రానున్న రోజుల్లో వడ్డెరలకు నామినేట్ పదవులలో పెద్దపెట వేస్తానని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం గిరిపురంలో శ్రీబాలాజీ వడ్డెర వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి శ్రీ బాలాజీ వడ్డెర వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. తిరుపతికి చేసిన అభివృద్ధిని చేయబోయే అభివృద్ధిని తెలియజేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో సంక్షేమ పాలన అందిస్తున్నారని తెలిపారు. అమ్మబడి వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేదోడు, ఆరోగ్యశ్రీ, ఇళ్ల పట్టాలు వాహన మిత్ర, విద్యా దీవెన, మహిళ సాధికారత పథకాలను అందజేస్తున్నానని చెప్పారు. మెట్రో నగరాలకు దీటుగా తిరుపతిలో 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు, 7 ఫ్రీ లెఫ్ట్ లు, 5 స్లిప్ వే రోడ్లు తో పాటు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తిరుపత అభివృద్ధికి పట్టం కట్టి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. శ్రీబాలాజీ వడ్డెర వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన సలహాదారు విడ్డగొట్టి రమణ మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధికి విశేష కృషి చేసిన భూమన అభినయ్ రెడ్డిని తిరుపతి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీబాలాజీ వడ్డెర వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మలకుప్పం శేఖర్, ప్రధాన సలహాదారులు విడ్డగొట్టి రమణ, ప్రధాన కార్యదర్శి ములివాగిలి చంద్రయ్య, కోశాధికారి బండి సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు వల్లెపు సుబ్బరాయుడు, డాక్టర్ టి హేమచంద్ర, తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ ఆలయ చైర్మన్ చైర్మన్ కట్ట గోపి యాదవ్, కార్పొరేటర్ బసవ గీత, దేరంగుల బాలాజీ, జగన్నాథం, మదన్మోహన్, గుంజు మోహన్, చంద్ర పాల్గొన్నారు.



## పావలా శాతం సీట్లు తెచ్చుకోలేని పవర్ లెస్ స్టార్ పవన్!

**- మరి, ఆ కుక్క బిస్కెట్లకు తోక ఎందుకు ఊపావు..?**

**- మంత్రి ఆర్కే రోజా సెటైర్లు**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** టీడీపీ–జనసేనలో ఏడుపులు... వైఎస్ఆర్‌సీపీలో డబుల్‌హ్యాపీ టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థుల జాబితాను శనివారం విడుదల చేసిన తర్వాత, మా పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినట్టుగా... వై నాట్ 175 ఎందుకు రీచ్ కాలేమనేది ఎవరికీ డౌట్‌లేదు. ఖచ్చితంగా మేము 175 స్థానాలకు 175 గెలుస్తామని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా చాలా సంతోషంగా ఉన్నారు. ఎప్పుడైనా ఒక పార్టీ అభ్యర్థుల జాబితా రిలీజ్ అయినప్పుడు ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటారు. అదేంటో గానీ.. టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థుల జాబితా రిలీజ్ చేశాక ఆ రెండు పార్టీల నేతలు, కార్యకర్తలు ఏడ్చుకుంటున్నారు. వైకాపా నేతలు, కార్యకర్తలు మాత్రం డబుల్ హ్యాపీగా సంబరాలు చేసుకుంటున్నారు.



**పావలా శాతం సీట్లు తెచ్చుకోలేని పవర్ లెస్ స్టార్**

ఆ రెండు పార్టీల తరపున పోటీచేసే అభ్యర్థుల జాబితాను చూశాక.. అసలు, పవన్‌కళ్యాణ్ ఎందుకు పార్టీ పెట్టాడో కూడా అర్థం కావట్లేదు. ఇది మాకే కాదు. జనసేన నాయకత్వానికి, కార్యకర్తలకూ ఏమీ అర్థం కాని పరిస్థితిలో, వారంతా అయోమయంలో ఉన్నారు. ఎందుకంటే, నిన్నటివరకూ.. పవర్ షేరింగ్.. సీట్ షేరింగ్.. ఓట్ షేరింగ్ అని పవన్ కల్యాణ్ ప్రగల్భాలు పలికాడు. తీరా పావలాశాతం కూడా సీట్లు తెచ్చుకోలేకపోయాడు ఈ పీకే పవర్‌స్టార్. వీటన్నింటినీ చూసి.. పవన్‌కళ్యాణ్‌ను పవర్‌స్టార్ కాదు.. పవర్ లెస్ స్టార్ అని ప్రజలు అంటున్నారు.

**ఆ కుక్క బిస్కెట్లకు ఎందుకు తోక ఊపావు..?**

2019లో అనుకుంటా.. ఓ సభలో పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ... తన పార్టీని తెలుగుదేశం ఎలా చూస్తుందో చెప్పుకొచ్చాడు. “జనసేన అంటే కుక్క బిస్కెట్లు పడేస్తే తోకూపుకుంటూ మన వెనుక తిరుగుతారు.. వీళ్లకు పది సీట్లు ఎక్కువ అని తెలుగుదేశం పార్టీ నేతలు మనల్ని అవమానిస్తున్నారని” ఆయన తన కార్యకర్తలకు గుర్తుచేస్తూ వీరావేశంతో మాట్లాడారు. “తన పార్టీ ప్రజల కోసం పుట్టిందని.. ఎవరి బిస్కెట్లకూ తలవొంచబోమని” బీరాలు పలికాడు. అవసరమైతే, మనమే వాళ్లకు ఎన్ని కావాల్నో అన్ని సీట్లు ఇస్తామంటూ చాలా పెద్ద పెద్ద మాటలు, కోతలు కోశాడు. మరి, ఈరోజు కేవలం 24 సీట్లకు కుక్క బిస్కెట్లు వేస్తే తోక ఊపుకుంటూ వెళ్లినట్టు .. చంద్రబాబుతో కలిసి ప్రెస్‌మీట్‌లో ఎందుకు కూర్చున్నాడో ఆయన తన కేడర్‌కు సమాధానం చెప్పాలి.

**ఏ ప్యాకేజీ కోసం బాబు కాళ్లు పట్టుకున్నావ్..?**

సముద్రం ఎవరి కాళ్లు పట్టుకోదు.. పర్వతం తలవంచదని” పెద్ద పెద్ద డైలాగులు కొట్టిన పవన్ కల్యాణ్.. మరి, ఏ ప్యాకేజీ కోసం 24 సీట్లకే చంద్రబాబు నాయుడు కాళ్లు పట్టుకున్నావు..? ఆయన విసిరిన ముష్టికి ఎందుకు తలవంచావో సమాధానం చెప్పమని జనసేన కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా నిన్ను నిలదీస్తున్న పరిస్థితి.

ఎవరి చంకనెక్కాలో తెలియని గందరగోళం వారిది

**40 ఇయర్స్ ఇండస్ట్రీ.. విజన్.. విస్తరాకుల కట్ట..**

కేంద్రంలో చక్రం తిప్పానని డబ్బాకొట్టుకునే చంద్రబాబు.. సినిమాల్లో పవర్‌స్టార్ అని చెప్పుకుంటూ.. బయట మాత్రం పవర్‌లేని స్టార్‌గా తిరుగుతూ బీరాలు పలికే పవన్‌కళ్యాణ్ ... వీరిద్దరూ జగన్ గారిని చూసి వణికిపోతున్నారు. పైకి కనిపించని భయం వారిలో స్పష్టంగా కనిపిస్తుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి గారిని ఎటూ ఎదుర్కోలేమని.. ఆయన్ను ఓడించలేమని .. పొత్తులతో అయినా ఆయన్ను దించాలని కలలుగంటూ వారు కూటమి కట్టారు. ఇద్దరూ కలిసి కొద్దిసేపేమో బీజేపీ చంకనెక్కాలని చూస్తారు.. బీజేపీ స్పందించేలోగా నే.. మరోవైపు కాంగ్రెస్ చంకనెక్కాలనే ప్రయత్నాలూ చేస్తారు. ఎవరూ చంకనెక్కించుకోకపోతే... పిల్ల పార్టీల వైపు కూడా చూస్తారు. వాళ్లల్లో వారికే పెద్ద గందరగోళం నెలకొంది.

## చిత్తూరు శాసన సభ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా జీజేఎం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు శాసన సభ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా జిజేయంను ఖరారు చేసినట్లు మాజీ ముఖ్య మంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శనివారం ప్రకటించడంతో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు లో నూతన ఉత్తేజం నెలకుంది, అధికార వైసిపి పార్టీ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ బరిలో ఎంసీ విజయానందరెడ్డికి ధీటైన వ్యక్తిగా గురజాల జగన్మోహన్ ను టిడిపి అభ్యర్థిగా ఖరారు చేయడంతో టిడిపి నేతలు భావిస్తున్నారు. చిత్తూరు నియోజక వర్గంలో గురజాల జగన్మోహన్ సేవా కార్యక్రమాలతో లేదా బడుగు, బలహీన వర్గాలకు చేరువ కావడంతో పాటు జిల్లా కేంద్రమైన చిత్తూరులో పసుపు జెండా రెపరెపలాడింది. టిడిపిలో అప్పటి వరకు ఓ రకంగాను, గురజాల జగన్మోహన్ అడుగుపెట్టాక మరో విధంగా మారిపోయింది. చిత్తూరు నియోజకవర్గం చిత్తూరు అర్బన్, రూరల్, గుడిపాల మండలాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు, టిడిపి అనుబంధ సంఘాల్లో నూతన ఉత్సాహం, ఉత్తేజాన్ని కలిగించారు. అప్పటివరకు నగరంలో అధికార పార్టీ నేతల ఫ్లెక్సీలు, బ్యానర్లు, భారీ కటౌట్ల స్థానంలో ప్రతిపక్ష టిడిపి ముఖ్య నేతల ఫ్లెక్సీలు, బేనర్లు, కటౌట్లు గోడ పత్రికలు వెలిశాయి. గురజాల జగన్మోహన్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సేవా కార్యక్రమాలను అనతి కాలంలో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి చిత్తూరు నియోజకవర్గ ప్రజల గుండెల్లో ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. చిత్తూరు టికెట్ గురజాలకు ఖరారు అయిన వెంటనే అధికార పార్టీ నుండి ద్వితీయ శ్రేణి నాయకత్వం, కొందరు కార్పొరేటర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు టిడిపి కండువాలు కప్పుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గ నాయకులు కార్యకర్తలలో గురజాల జగన్మోహన్ టిడిపి ఆశయాలను ముందుకు తీసుకు పోయేలా ఆత్మవిశ్వాసాన్ని నింపారనడంలో ఎలాంటి సందేహం లేదు. మరోవైపు జనసేన నాయకత్వం గురజాల జగన్మోహన్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ గురజాల జగన్మోహన్ అయితేనే చిత్తూరులో విజయ అవకాశాలు ఉంటాయని అన్నారు. గురజాల జగన్మోహన్ చిత్తూరు నుండి పోటీ చేస్తే గుడిపాల సొంత మండలం కావడం కలిసొస్తుందని టిడిపి కంచుకోటగా ఉన్న గుడిపాల మండలం తిరిగి ఆ పార్టీ కంచుకోటగా మారే అవకాశం ఉంది. గుడిపాల మండలానికి చెందిన గురజాల జగన్మోహన్ నాయుడు ఇటీవల కాలంలో క్రియాశీలకమయ్యారు.



చిత్తూరు శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్

ప్రస్తుతం పార్టీ కార్యక్రమాలన్నీ ఆయన ఆధ్వర్యంలోని జరుగుతున్నాయి. పేదలకు నాలుగు చక్రాల బండ్లను పంచడం, నిత్యావసర వస్తువులు పంచడం తదితర కార్యక్రమాలతో జగన్ మోహన్ నాయుడు ప్రజల్లోకి వెళుతున్నారు. దాన ధర్మాలు కూడా చేస్తున్నారు. యువగళం ముగింపు యాత్రకు కూడా ఆయన 40 లక్ష రూపాయల వ్యయంతో ప్రత్యేక రైలును ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు ఆధ్వర్యంలో టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులందరూ చిత్తూరు పట్టణంలో ఇంటింటికి తిరిగి తిగిరి తమ పార్టీనే గెలిపించాలని లక్ష్యంగా ఉన్నారు. ఇదిలా ఉండగా అభ్యర్థిగా కేటాయించిన అనంతరం జి జే యం కాణిపాకం లో వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకుని అనంతరం భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి నగరం లోని స్థానిక పి సీ ఆర్ సర్కిల్ నందుగల జ్యోతిరావు పూలే, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జి జే యం మాట్లాడుతూ తనకు తూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నియోజకవర్గం లోని నాయకులను అందరిని కలుపుకుని అత్యధిక మెజార్టీని సాధించి నారా చంద్రబాబునాయుడు కి బహుమతిగా ఇస్తానని హామీ ఇచ్చారు.

# ఘనంగా తిరుపతి ఆవిర్భావ దినోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**తిరుపతి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు డీఎంసీ భాస్కర్, ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం అలిపిరి శ్రీవారి పాదాల మండపం వద్ద కొబ్బరికాయలు కొట్టి శ్రీవారికి ముక్కులు చెల్లించుకున్నారు.అనంతరం అలిపిరి మెట్లు మార్గం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్ రెడ్డి, కట్ట జయరాం యాదవ్, పెనుబాల చంద్రశేఖర్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి సుమారు 1000 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న తిరుపతి నగరం 1130వ సంవత్సరం ఫిబ్రవరి నెల 24వ తేదీన ఆవిరిపించిందన్నారు. ఇందుకు ప్రధాన కారణం గోవిందరాజు స్వామి ఆలయ నిర్మాణం తోని తిరుపతి నగరం ప్రారంభమైందన్నారు. ఆ తర్వాత ఆలయం చుట్టూ నివాసాల నిర్మాణాలు చేపట్టడంతో బ్రాహ్మణ అగ్రహారంగా ఏర్పడిందన్నారు.మొదట ఇది బ్రాహ్మణుల కోసం ప్రత్యేకించిన అగ్రహారంగా ఉండేది. తొలుత తిరుపతిని రామానుజపురం అనీ, తర్వాత గోవిందరాజపురం అని పిలిచేవారు. ఆ తర్వాత దీనికి తిరుపతి అనే పేరును శ్రీరామానుజాచార్యుల వారే పెట్టారని చరిత్ర చెబుతుంది అన్నారు. ద్రవిడ భాషలో ఉన్న 'తిరుపడి' నుండి ఈ తిరుపతి పదంవచ్చింది. మొదట తిరుపతి నేటి గాంధీ రోడ్డు (రాజావీధి), గోవిందరాజ తేరు వీధి, కరణాల వీధి, బేరివీధి (వ్యాపార వీధి) వీటి మధ్యన ఉన్న ప్రాంతమే రామానుజాచార్యులు ఉండేదని చెప్పారు.ఈ కార్యక్రమంలో రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, జగన్నాథం, చేజర్ల మనోహర్ ఆచారి, వరప్రసాద్, తులసి యాదవ్, వెంకటేష్ యాదవ్, చౌడం మధు, జిఎంకే నారాయణ, యువ పాల్గొన్నారు.

**రాయలసీమ రంగస్థలి కళాకారుల ఆధ్వర్యంలో....**రాయలసీమ రంగస్థలి కళాకారుల ఆధ్వర్యంలో తిరుపతి పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కళాకారులు స్థానిక భక్తులు గోవింద నామ సంకీర్తన చేస్తూ తిరుపతి మాడవీధుల్లో సంచరిస్తూ భక్తి భావాన్ని పెంచారు.

ప్రతి శనివారం రాయలసీమ రంగస్థలి కళాకారులుతో నగరంలో సంకీర్తన చేయాలని సంకల్పించారు. ఇందులో భాగంగా తిరుపతి నగరం పుట్టినరోజు ను పురస్కరించుకుని వేకువజామున స్నానమాచరించి గోవింద నామాలు ధరించి గోవింద నామ సంకీర్తనలు చేస్తూ గోవిందరాజ స్వామి ఆలయ మడవిధుల్లో మంగళ వాయిద్యాలు నడుమ సంకీర్తనాలు ఆలపించారు.. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన తిరుపతిలో భగవంతుని సంకీర్తన చేయడం లేదా భజన చేయడం ఎంతో పుణ్యాన్ని ఇస్తుందన్నారు. నేడు తిరుపతి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. తిరుపతి లాంటి పుణ్యక్షేత్రంలో పుట్టడం లేదా జీవించడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలం కళాకారులు గుండాల గోపీనాథ్, ఎన్ రాజా, జేజిరెడ్డి, సుబ్రహ్మణ్యం కసావునూరు వాసు రెడ్డి, తిరుపాలాచారి, నరసింహారెడ్డి శాంబోల హరినాథ్, చెంగారెడ్డి, వెంకటరామయ్య, ధనంజయ రెడ్డి,కృష్ణ మూర్తి రెడ్డి ప్రభాకర్ నాయుడు, విజయసింహా రెడ్డి, కళాకారులు భక్తులు పాల్గొన్నారు.



## కాణిపాకం నందు త్వరలో పలు అభివృద్ధి కార్యక్రమాలుప్రారంభోత్సవాలు శంఖుస్థాపనలు

ఐరాల,(మేజర్ న్యూస్) కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి అలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా శనివారం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి అధ్యక్ష తన ఆలయ ట్రస్టుబోర్డు సమావేశం సమావేశ మందిరంలో జరిగింది., ఈ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగింది, గత ఏడాది జనవరి మాసం ఆదాయ వ్యయాలను గురించి చర్చించారు, 2024-2025 బడ్జెట్ పై, పలు టెండర్లు లీజులు, లైసెన్సులు, చర్చించారు, మార్చి మొదటివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుసాధపనలు ప్రారంభోత్సవాలు,శంఖుస్థాపన లు చేయడానికి తీర్మానం చేసినారు, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గోపి, కాంతమ్మ, సుబ్బలక్ష్మమ్మ, జయశ్రీ, వెంకటరమణమ్మ, సుశీల, రామసుబ్బమ్మ, ప్రతిమ, ఎక్స్అఫ్సియో సభ్యులు సోమశేఖర్ గురుకుల్, ఈ.ఈ వెంకటనారాయణ, ఏఈఓ లు కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి, హరి మాధవరెడ్డి, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, తదితరులు పాల్గొన్నారు.

## కె.సి ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స.

కుప్పం, మేజర్ న్యూస్: కుప్పం పట్టణంలోని కె.సి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి లో శుక్రవారం 45 సంవత్సరాల వయసు గల మహిళ 2 సంవత్సరాల నుంచి కడుపు నొప్పితో బాధపడుతూ కె.సి ఆస్పత్రి వైద్య సిబ్బందిని సంప్రదించగా గర్భాశయ కణతి ఉన్నట్లు నిర్ధారణ చేసిన వైద్యులు డా,,మంజునాథ్, డా,, శిల్పా తెలిపారు. శస్త్రచికిత్స ద్వారా 3.5 కిలోల కణతి తొలగించినట్లు వారు తెలిపారు. ఈ చికిత్స అనంతరం రోగి ఆరోగ్యంగా మరియు స్థిరంగా ఉందన్నారు. కే.సి హాస్పిటల్ వారి కృషికి వైద్యులను మరియు బృందాన్ని అభినందించింది.

# కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆదేశాలుతో రాష్ట్ర కార్యదర్శి శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ సూచనలుతో గ్రామ గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటి గడపకు పర్యటించి భారతీయ జనతా పార్టీ కోలా ఆనంద్ కుమార్ గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేపట్టారు. అందులో భాగంగా గురప్పనాయుడు కండ్రిగ, ఇలగనూరు పంచాయతీ, విరూపాక్షిపురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు, నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలకు చెందిన కరపత్రాలను నరేంద్రమోదీ క్యాలెండర్లను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ మన ప్రధాని నరేంద్రమోదీ పేదలు, రైతులు, మహిళలు, యువత అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అవి అమలు జరుగుతున్నాయా లేదా అని వికసిత్ భారత్ సంకల్ప బస్ యాత్ర గ్రామ సభలు ద్వారా లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఉచితంగా రేషన్ బియ్యం కరోన సమయం నుంచి ఉచిత రేషన్ బియ్యం పేదలకు ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి అన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీకీ మరొక్కమారు - శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కోలా ఆనంద్ కుమార్ కీ ఒక్కసారి అవకాశం కల్పించాలని ప్రతిఒక్కరిని కోరుతూ కమలం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికీ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేడం కృష్ణయ్య, ఓబీసీమోర్చా జిల్లా సెక్రటరీ పెద్దపాలెం రవి అచ్చారి, ఓబీసీమోర్చా మండల అధ్యక్షులు పుచ్చకాయల రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శిలు కందాటి మునిరాజ, కేతినేని బాలాజీ నాయుడు, కిసాన్ మోర్చా అధ్యక్షులు చొక్కాని రవిచంద్ర, కందాటి సుబ్బరామిరెడ్డి, దళిత మోర్చా అధ్యక్షులు ఈడూరు సురేష్, మహిళమోర్చా అధ్యక్షురాలు తల్లం గీత, ఓబీసీమోర్చా పుచ్చకాయల రమేష్ యాదవ్, కాశీ రాజనేల, పొన్నెరి తూకారం, చిత్తికాటు బాలాజీ, యువమోర్చా అధ్యక్షులు సూరా బిందు కుమార్ రాయల్, ఈడూరు సురేష్, పూడి దొర బాబు, డక్కిలి శివ తదితరులు పాల్గొన్నారు.